


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
బుధవారం 26 ఫిబ్రవరి 2025 పేజీలు 8

# కమీషన్ల కక్కుర్తితో తరిమేశారు!!

రాష్ట్రంలో కంపెనీలను తరిమేసింది జగన్‌రెడ్డి కాదా?
ఏపిపి, అమర్‌రాజా, లూలూ కంపెనీలు తరిమేసి నీతులా
మీ పాలనలో విధ్వంసం, వినాశనం తప్ప ఏం జరిగిందని..
మేజర్‌పోర్టును మీ ఏ2 కోసం మైనర్ పోర్టుగా మార్చలేదా?
వాలంటీర్లను రెన్యువల్ చేయకుండా రాజీనామా డ్రామాలు
శాసనమండలిలో ధ్వజమెత్తిన మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

సూర్యప్రతినిధి, ఒంగోలు



వైసిపి అధికారంలో ఉన్నప్పుడు కమీషన్ల కక్కుర్తితో పరిశ్రమల్ని తరిమివేశారని, రామాయపట్నం మేజర్ పోర్టును ఏ2 కోసం మైనర్‌పోర్టుగా మార్చి, వాలంటీర్లను రెన్యువల్ చేయకుండా రాజీనామా డ్రామాలు ఆడి నీతులు చెబుతారా అంటూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి శాసనమండలిలో ధ్వజమెత్తారు. మంగళవారం మండలి లో జరిగిన గవర్నర్ ప్రసంగ ధన్యవాద తీర్మానంలో వైసిపి సభ్యుల మిగతా 3లో



# రిలయన్స్ సీబీజీ ప్లాంట్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలి

సూర్యప్రతినిధి, ఒంగోలు

రిలయన్స్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయబోయే 500 కంప్రెస్ట్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు ఆదేశించారు. సీబీజీ ప్లాంట్ల నిర్మాణానికి సంబంధించి రిలయన్స్ ప్రతినిధులు, ఇంధన శాఖ అధికారులతో సచివాలయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో సీబీజీ ప్లాంట్ల నిర్మాణానికి సంబంధించి రూ.65,000 కోట్లు పెట్టుబడి పెట్టడానికి రిలయన్స్ సంస్థ గతంలోనే రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయు కుదుర్చుకుంది. ఈ నేపథ్యంలో ప్లాంట్ల నిర్మాణం ప్రారంభానికి అవసరమైన సంస్థాగత చర్యలపై చర్చించారు. రాష్ట్రంలో తొలి దశలో మిగతా 3లో

భూ కేటాయింపులు, మౌలిక వసతుల ఏర్పాటుపై మంత్రి గొట్టిపాటి సమీక్ష

2.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు

బంజర భూముల్లో ఏర్పాటుతో రైతులకు అదనపు ఆదాయం

# ఒంగోలులో వైసిపి ఖాళీ

20 మంది వైసిపి కార్పొరేటర్లు జంప్
మాజీ మంత్రి బాలినేని ఆధ్వర్యంలో జనసేన తీర్థం
అధినేత పవన్‌కల్యాణ్ సమక్షంలో చేరిక
బాలినేని ప్రణీత్‌రెడ్డితో పాటు కార్పొరేటర్లకు కండువా కప్పి సాదర స్వాగతం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఖాళీ అయ్యింది. 20 మంది వైసిపికి చెందిన కార్పొరేటర్లు, ఇద్దరు కోఆప్షన్ సభ్యులు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో మంగళవారం అమరావతిలోని కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలోకి చేరారు. బాలినేని ప్రణీత్‌రెడ్డితో పాటు 20 మంది కార్పొరేటర్లు, ఇద్దరు కో ఆప్షన్ సభ్యులకు పార్టీ కండువా కప్పి పవన్ కల్యాణ్ సాదరంగా ఆహ్వానం పలికారు. పక్కనే మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డితో పాటు ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌లు ఉన్నారు.






## ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: వేసవిలో ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించు కోవాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండలంలోని గోవాడ, చినకొత్తపల్లి గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలి అని దీనివలన మన భూమి లో ఉండే పోషకాలు, సూక్ష్మ పోషకాలు, సేంద్రియ కర్బనం ,లవణ సూచిక మొదలైన వివరాలు తెలుస్తాయన్నారు. దీనిని బట్టి ఎరువుల వాడకం చేసుకోవాలని తద్వారా సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చుని తెలిపారు. కార్యక్రమం లో ఉద్యాన శాఖ అధికారి ఎస్ దీప్తి, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు సాయి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన అంగన్వాడి శిక్షణ తరగతులు



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు హైస్కూల్లో గత ఆరు రోజులుగా అంగన్వాడి కార్యకర్తలకు జరుగుతున్న శిక్షణ తరగతులు మంగళవారంతో ముగిశాయి. దోనేపూడి సెక్టార్ సూపర్వైజర్ ఫజరున్నిసా ఆధ్వర్యంలో జరిగిన సమావే శంలో సిడిపిఓ విజయలక్ష్మి, ఈ సిడిపిఓ విజయ రాణి, రిసోర్స్ పర్సన్స్ సుధాకర్ ,సాల్మన్, శ్రీనివా సరావు, యోగ నిర్వాహ కులు ప్రసాద్ నిర్మల పాల్గొన్నారు.

## మహాశివరాత్రి తిరునాళ్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు: ఎస్సై



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: గోవాడ శ్రీ బాల కోటేశ్వర స్వామి మహాశివరాత్రి తిరునాళ్ల సందర్భంగా చెరుకుపల్లి టౌన్ లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై టి. అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం అయినా విలేకరులతో మాట్లాడుతూ తిరునాళ్ల సందర్భంగా దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున భక్తులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అంబేద్కర్ సెంటర్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చిన్నపిల్లలు ఉన్నవారు పిల్లలను తమ వెంటపెట్టుకుని తీసుకువెళ్లాలన్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా పోలీస్ సిబ్బందితో తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. తిరునాళ్లకు మండలంలోని గ్రామాలలో ప్రభలు కట్టే కమిటీ సభ్యులు ముందుగా పోలీసు వారి అనుమతి తీసుకోవాలి ఆయన అన్నారు.

## బాబు వివరాలు తెలిసినవారు సంప్రదించండి



బాపట్ల, మేజర్‌న్యూస్: పూనూరు, గన్నవరం గ్రామాల మధ్య దొరికిన కార్తీక్ అనే బాబు ను జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న ప్రత్యేక దత్తత సంస్థ బాపట్ల శిశుగృహ, ఫైర్ స్టేషన్ దగ్గర, అక్బర్ పేట, బాపట్ల, బాపట్ల జిల్లా కార్యాలయంలో తేది 16.12.2024 నుండి ఆశ్రయం పొందుచున్నాడు. ఈ బాబుకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు లేదా సంరక్షకులు ఎవరైన బాబును గుర్తించిన యెడల ఈ ప్రకటన వెలువడిన 30 రోజుల లోపు వచ్చి తగు ఆధారములు చూపించి బాబును తీసుకుని వెళ్లవచ్చును. లేనిచో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారి ఆదేశాల ప్రకారం ఈ బాబును అనాధగా ప్రకటించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం దత్తత ఇవ్వబడునని తెలిపారు బాపట్ల జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికారిత అధికారిని కె.ఉమా. వివరాలు తెలిసినవారు ఫోన్ నెంబర్ కు 7382607242 సంప్రదించమని కోరారు.

# ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడానికి సిద్ధం



బాపట్ల, మేజర్‌న్యూస్: కృష్ణ, గుంటూరు శాసన మండలి నియోజకవర్గం ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఎన్నిక పరిశీలకులు వి కరుణ తెలిపారు. శాసనమండలి ఎన్నికల నిర్వహణపై కృష్ణా, గుంటూరు నియోజకవర్గంలోని జిల్లా కలెక్టర్లతో ఎన్నికల పరిశీలకులు కరుణ మంగళవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. శాసనమండలి ఎన్నికలు సజావుగా జరగడానికి అన్ని చర్యలు తీసుకోవాలని కరుణ సూచించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి హాజరయ్యారు. శాసనమండలి ఎన్నికలు సమర్థంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఎన్నికల పరిశీలకులకు వివరించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల విధుల నిర్వహణకు అధికారులు, ఉద్యోగులను నియమించామన్నారు. ఎన్నికల సామాగ్రి అన్ని కేంద్రాలకు తరలిస్తున్నామని చెప్పారు. సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వర్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అధినేత ఆదేశానుసారం పిలుపునిచ్చిన నామన




బాపట్ల, మేజర్‌న్యూస్: రేపు జరగనున్న పట్టభద్రుల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ పోటీ చేస్తున్న తరుణంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. అనంతరం జరిగిన పత్రిక సమావేశంలో నామన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు వీర మహిళలు జన సైనికులు నియోజకవర్గంలోని పట్టభద్రులను చైతన్యవంతులు చేసి పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చేలా వారి మొదటి ప్రాధాన్యత ఓటు ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు వేసేలా అభ్యర్థించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రూరల్ మండలం పార్టీ అధ్యక్షులు దాసరి యేసు బాబు, పిట్టలవానిపాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బ్యాగ్ (దాదా), ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ సభ్యురాలు బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రి డెవలప్మెంట్ సభ్యురాలు అగిశెట్టి విజయ మాధురి, లీగల్ సెల్ కత్తి నాగలక్ష్మి, కొక్కిరాల రాజేంద్ర, షేక్ కరీముల్లా, జిడుగు రాజేష్ కుమార్, ఆగిశెట్టి శ్రీకాంత్, ఆకుల కోటేశ్వరరావు, చర్లపల్లి ఏసోబు, నాయుడు ఆనంద్, సయ్యద్ అన్సారి, షేక్ రఫీ, నామన శ్యామ్ కుమార్, గంట నాగమల్లేశ్వరరావు, సయ్యారం వంశీ కిరణ్, సిహెచ్ సత్యనారాయణ, సిహెచ్ సాయి మురళి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివ భక్తుల సేవకు కదిలిన బొమ్మలాపురం గ్రామస్తులు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద బొమ్మలాపురం గ్రామ పెద్దలు గ్రామస్తులు మొత్తం కలిసి బోడె నాయక్ తాండ సబ్ స్టేషన్ వద్ద శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు వచ్చు భక్తులకు శివ స్వాములకు అన్నదానం ఏర్పాట్లు ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఉదయం 7 గంటలకు టిఫిన్, మధ్యాహ్నం భోజనం రాత్రికి భోజనం ఏర్పాట్లు చేస్తున్నారు. మూడు రోజులపాటు అన్నదానం నిర్వహిస్తారు. భక్తుల శివ భక్తుల సేవకు సిద్ధమయ్యారు. ప్రతి యేడాది శ్రీశైలం వెళ్లే శివ భక్తులకు అన్నదానం చేస్తూ సేవా భావాన్ని చాటుకుంటున్నారు. శ్రీశైలం వెళ్లే భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి. భక్తులకు స్వయంగా అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా భక్తులు ఉచిత భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు.

# హమాలీ కార్మికుల కూలీ రేట్లు జీవో ఇవ్వాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తహసిల్దార్ కార్యాలయం దగ్గర సివిల్ సప్లై హమాలీ కార్మికుల ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కె.తిరుమలరావు మాట్లాడుతూ 2024 జనవరి 1 నుంచి రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై హమాలీ గొడవల్లో పనిచేస్తున్న కార్మికులకు ఎప్పుడు, దించుడు కూలి 25 రూపాయల నుంచి 28 రూపాయలకు పెంచిందని ఇప్పటికీ ఆ పెంచిన కూలి రేట్లు అమలు చేస్తూ జీవో ఇవ్వలేదని అన్నారు. పెంచిన కూలీరేట్లకు జీవో ఇవ్వాలని అరియర్స్ చెల్లించాలని అన్నారు. హమాలి పని చేస్తూ వయసు రిత్యా రిటైర్డ్ అయిన హమాలీ కార్మికులకు వారి అకౌంట్లో పిఎఫ్ జమ చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం సమస్యలతో కూడుకున్న వినతి పత్రాన్ని గిద్దలూరు తాసిల్దార్ గారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి.ఆవులయ్య, డి.థామస్, హమాలి యూనియన్ నాయకులు ఓబులేష్, పి.శ్రీనివాసులు, ఎస్.పిచ్చి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గత వైభవపు ఆనవాళ్లే దేశచరిత్రకు మధింపురాళ్లు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గత వైభవపు ఆనవాళ్లు దేశ చరిత్రకు మధింపురాళ్లు వాటిని పరిరక్షించుకోక పోతే చరిత్ర కాలగర్భంలో కలిసి పోతుందని విశ్రాంత ఆచార్యులు సూరం నారాయణ రెడ్డి అన్నారు. ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ సంఘ సేవకులు యోగా టీచర్ బియస్ నారాయణ రెడ్డి సహకారంతో గిద్దలూరు మండలంలోని కె.యస్.పల్లె హైస్కూల్లో, పొదలకొండపల్లె హైస్కూల్లో ముళ్లపాడు గంజి వీర భద్రయ్య హైస్కూల్లో విశ్రాంత ఉద్యోగుల భవనం నందు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178వ వర్ధంతి జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విశ్రాంత ఆచార్యులు యస్ నారాయణ రెడ్డి ముందుగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కిసాన్ సెల్ కార్యదర్శి పి.రమేశ్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, బిజెపి గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి శేఖర్, బిజెపి జిల్లా కార్యదర్శి బావణాసి ఆంజనేయులు, కమ్యూనిటీ హెల్త్ అధికారి అఖిబ్ ఖాన్, బిజెపి మైనార్టీ కార్యదర్శి ఖాదర్ వలి, మంజురేఖ ప్రధానోపాధ్యాయులు, జనార్ధనరెడ్డి, మహమ్మద్ రఫీ, పంట శివమల్లారెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు బీరువా, కుర్చీలు బహుకరణ



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రొటేరియన్ కోట అంజమ్మ, సౌజన్యంతో ఎన్టీఆర్ కాలనీ లోని ప్రాథమిక పాఠశాలకు పది వేల రూపాయలు విలువ చేసే బీరువా, కుర్చీలు బహుకరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, కౌన్సిలర్ గుంజి కోటేశ్వరరావు, కోనేటి అనిల్, సందిరెడ్డి శ్రీనివాసరావు, చిన్ని మురళీకృష్ణ, ఊటుకూరు రామకోటేశ్వరరావు, అన్నంగి సుబ్బారావు, అంజాద్ భాషా, అలహరి హరిప్రసాద్, దాత గోవిండ్, పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు కోట అంజమ్మ, ఉపాధ్యా యినులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచారు.

## దుప్పిని ఢీకొట్టిన గుర్తుతెలియని వాహనం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని బోడే నాయక్ తాండా సమీపంలో శ్రీశైలం మార్గంలో గుర్తు తెలియని వాహనం దుప్పిని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో దుప్పి ఎడమ కాలు విరిగింది. ప్రయాణికులు గమనించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అటవీ శాఖ అధికారులు దుప్పిని చికిత్స కోసం వైద్యశాలకు తరలించారు.

## నేడు బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ షిర్డీ సాయిబాబా దేవస్థానంలో బుధవారం మహాశివరాత్రి సందర్భంగా భవాని శంకర స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం కమిటీ తెలిపారు. నూతన నాగభరణం, ఇత్తడి పీఠముతో శ్రీ భవాని శంకర స్వామి వారిని అలంకరించడం జరుగుతుందన్నారు. ఉదయము నుండి స్వామివారికి పంచామృత రుద్రాభిషేకములు నిర్వహించడం జరుగుతుందని భక్తులు స్వయముగా అభిషేకములో పాల్గొన వచ్చునని తెలియజేశారు. ప్రదోష కాలమునందు అభిషేకము, సాయంత్రము 6 గం.లకు స్వామివారికి 108 వెండి పూలతో అర్చన, రాత్రి 7 గంటలకు శివ పార్వతుల కళ్యాణం, 9 గం.ల నుండి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 12 గం.కు లింగోద్భవ కాలము నందు మహామంగళ హారతి జరుగును. భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు.

# క్విస్ కళాశాల మరో ముందడుగు

## అంతర్జాతీయ యూనివర్సిటీలో విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ సర్టిఫికెట్లు అందజేసిన యాజమాన్యం



ఒంగోలు, మేజర్‌న్యూస్: తమ కళాశాలలో చదివే విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. క్విస్ కళాశాల యాజమాన్యం, అంతర్జాతీయ యూనివర్సిటీలతో కలిసి విద్యార్థులకు ఇంటర్న్ షిప్ చేసే అవకాశాన్ని కల్పిస్తోంది. దాంట్లో భాగంగానే సీఎస్ఈ, అనుబంధ బ్రాంచ్ లకి చెందిన 30 మంది విద్యార్థులు యూకేలోని టాప్ యూనివర్సిటీ అయినా కార్డిఫ్ మెట్రోపాలిటన్ యూనివర్సిటీలో ఇంటర్న్ షిప్ పూర్తి చేసుకున్నారు. దాదాపు నెల రోజుల పాటు ఆన్‌లైన్ ద్వారా క్విస్ విద్యాసంస్థలు, కార్డిఫ్ యూనివర్సిటీ సంయుక్తంగా ఈ ఇంటర్న్ షిప్‌ని పిల్లలకి అందించారు. ప్రొఫెసర్ రాజ్ రామచంద్రన్ పర్యవేక్షణలో విద్యార్థులు ఇంటర్న్ షిప్‌ని పూర్తి చేసుకున్నట్లు సీఎస్ఈహెచ్ వోడీ డాక్టర్ బుజ్జిబాబు తెలియజేశారు. కోర్సు పూర్తి చేసిన విద్యార్థులను క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి అభినందించారు. ఈ సందర్భంగా క్విస్ కాలేజీలోని రామానుజన్ సెమినార్ హాల్‌లో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు ప్రసంశా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్విస్ కళాశాలలో చదివే ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించడమే లక్ష్యంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని దాంట్లో భాగమే ఈ ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్ అని అన్నారు. ఈ సందర్భంగా క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు మాట్లాడుతూ ఇంటర్న్ షిప్ ప్రాముఖ్యతను పిల్లలకు తెలియజేశారు. ఇంటర్నేషనల్ యూనివర్సిటీ లెవెల్ సర్టిఫికెట్ రావడం చాలా ఆనందంగా ఉందని కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులు అన్నారు. ఈ కోర్సు తమకు చాలా బాగా ఉపయోగపడుతుందని, ఇలాంటి అవకాశాలు ఇస్తున్న యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ బుజ్జిబాబు పర్యవేక్షించారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన వివిధ విభాగాల డైరెక్టర్లు, డీన్‌లు, హెచ్ వోడీలు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కమీషన్ల కక్కుర్తితో తరిమేశారు!!

మొదటి పేజీ తరువాయి వ్యాఖ్యలను ఖండిస్తూ ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన లూలు, అమర్‌రాజా, ఏషియన్ పార్క్ ఇండస్ట్రీ వంటి కంపెనీలన్నింటిని తరిమివేసిన ఘనత వైఎస్ జగన్‌రెడ్డిదని మండిపడ్డారు. వైసిపి నాయకులు గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన కంపెనీల గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టుందన్నారు. జగన్ రెడ్డికి విధ్వంసం, వినాశనం తప్ప అభివృద్ధి చేయడం తెలియదని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం గతంలో రామాయపట్నంలో పోర్టు శంకుస్థాపన చేశారు. ఏషియన్‌పల్ప్ ఇండస్ట్రీస్ 24వేల కోట్ల రూపాయల పెట్టుబడి తెస్తే తరిమివేయలేదా అని వైకాపా ఎమ్మెల్సీలను ప్రశ్నించారు. లూలూ, అమరరాజా పరిశ్రమలు తరలిపోలేదా, వీరు ఇండస్ట్రీస్ గురించి మాట్లాడుతారా అన్నారు. మేజర్‌పోర్టుగా ఉన్న రామాయపట్నం పోర్టును మైనర్ పోర్టుగా మార్చి ఆ పోర్టును మీ ఏ2కు అప్పజెప్పలేదా అని దుయ్యబట్టారు. మీవలన పరిశ్రమలు తరలిపోతే నీతులు మాట్లాడుతున్నారని, కందుకూరు ప్రాంతంలో ఉండాల్సిన ఏషియన్ పల్ప్ ఇండస్ట్రీ తరలిపోయేందుకు కారణం మీరు కాదా అని ప్రశ్నించారు.

### రెన్యువల్ చేయకుండా రాజీనామా డ్రామాలు

వాలంటరీ వ్యవస్థపై మంత్రి స్వామి మాట్లాడుతూ 2023 ఆగస్టు నుంచి వాలంటీర్లను రెన్యువల్ చేయకుండా రాజీనామాల డ్రామాలు ఆడింది మీరు కాదా అని ప్రశ్నించారు. రెన్యువల్ చేస్తే జీతాలు ఇద్దామని చూశాం కానీ రెన్యువల్ చేయలేదు. వీళ్ల ఎంత పాకులాడిన వీరు చేసిన ద్రోహాన్ని వాలంటీర్లు గమనించారని సభ దృష్టికి తెచ్చారు. ప్రజలు వైకాపాను తిరస్కరించినా, నీతులు మాట్లాడుతున్నారని, 11లో కూర్చొనబెట్టారు జనాలు తీర్పు ఇచ్చారు అని మంత్రి ఫైర్ అయ్యారు.

# ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు

## డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు.పరమేశ్వరుని అనుగ్రహముతో దర్శి నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా దర్శి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగాడాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ఈ పర్వదినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆ పరమేశ్వరుని అనుగ్రహముతో సుభిక్షంగా ఉండాలని, స్వామి ఆశీస్సులతో సీఎం చంద్రబాబు నేతృత్వంలో సంక్షేమ ఫలాలు ప్రజలకు సమృద్ధిగా అందుతున్నాయన్నారు. మహా శివరాత్రి రోజున స్వామి వారి ఉపవాస దీక్షలో ప్రజలందరూ భక్తితో కొలిచి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని, కోరిన కోర్కెలు నెరవేరాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని డాక్టర్ లక్ష్మి ఆకాంక్షించారు.

# మహిళలకు అండగా సఖి వన్ స్టాప్ సెంటర్

## నగరంలో సఖి వన్ స్టాప్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మహిళలకు అండగా 'సఖి వన్ స్టాప్ సెంటర్' ఉంటుందని జిల్లాఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. ఒంగోలులోని జీజీహెచ్ హాస్పిటల్ ఆవరణలో ఉన్న 'సఖి వన్ స్టాప్ సెంటర్'ను మంగళవారం ఎస్పీ సందర్శించారు. సహాయం కొరకు వచ్చిన బాధిత మహిళలు ఉండేందుకు ఏర్పాటు చేసిన ఈ సెంటర్ లో కేంద్ర నిర్వాహణ గది, పోలీస్ సలహాదారు గది, రెసెప్షన్, తాత్కాలిక వసతి, వైద్య సలహాదారు, న్యాయ సలహాదారు, కుటుంబ సలహా, వంటగది, కౌన్సిలింగ్ రూమ్‌లను తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. సెంటర్‌లో సిబ్బంది పనితీరును సమీక్షించి, పలు సూచనలు తెలియజేశారు. బాధిత మహిళల ఆశ్రయం కోసం, వారి సమస్య పరిష్కారం కోసం 'సఖి వన్ స్టాప్ సెంటర్' ఆశ్రయించినపుడు వారి సమస్య తెలుసుకొని వాటిని పరిష్కరించుటకు వ్యవహరించవలసిన విధివిధానాల గురించి సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. మహిళలు, చిన్నారులు ఎటువంటి సహాయం కావాలన్నా ఉమెన్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 181కు కాల్ చేసి సంప్రదిస్తే 'సఖి వన్ స్టాప్ సెంటర్' నుండి సహాయం పొందవచ్చన్నారు. గృహ హింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు,యాసిడ్ దాడులు, మహిళల అక్రమ రవాణా, బాలలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, కిడ్నప్, సోషల్ వెబ్సైట్ల ద్వారా జరిపే నేరాలు, వరకట్న వేధింపులు, మరణాలు, పనిచేసే ప్రదేశంలో మహిళలపై వేధింపులు, తల్లిదండ్రుల నిర్లక్ష్యం తదితర ఫిర్యాదులపై మహిళలు నిర్భయంగా ఈ నెంబర్‌కు కాల్ చెయ్యవచ్చునని ఎస్పీ తెలిపారు. భాదితుల రిక్వెస్ట్ మేరకు గరిష్టంగా 10 రోజుల లోపు ఆశ్రయంతో పాటు భోజనం ఇతర వసతులు కల్పించడం కూడా కల్పించడం జరుగుతుందన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ జ్యోతి సుప్రియ, లాయర్ యస్. స్పందన, డబ్ల్యుఎస్ఐ గౌతమి, సిబ్బంది ఉన్నారు.

# శిక్షణలో అంశాలు క్షేత్ర స్థాయిలోకి తీసుకువెళ్లాలి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : నిపున్ భారత్ మిషన్ లక్ష్యాలు అనుగుణంగా రాష్ట్రంలో అంగన్వాడీ కార్యకర్తలకు సాల్ట్ ద్వారా ఇస్తున్న శిక్షణలోని అంశాలను క్షేత్రస్థాయికి తీసుకుని వెళ్ళినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. శ్రీదేవి అన్నారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అంగన్వాడీ కార్యకర్తలకు ఇస్తున్న శిక్షణ ముగింపు రోజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి పౌరుడు నైపుణ్యంగా ఎదగాలని లక్ష్యంతోనే సాల్ట్ ప్రాజెక్టు ద్వారా ప్రభుత్వం శిక్షణ ఇస్తుందన్నారు. చిరు సంక్షేమ పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా ఈ శిక్షణ చేస్తున్నారని దీనిని క్షేత్రస్థాయిలోకి వెళ్లి అమలు చేసినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. తల్లిదండ్రుల తర్వాత అంగన్వాడీ కార్యకర్తలే ప్రధానమని వారి తర్వాతనే ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు విద్యార్థులు రావడం జరుగుతుందన్నారు. పిల్లల్లో సమగ్ర అభివృద్ధి సాధించడం కోసం ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అనురాధ, డిఆర్పీలు కృష్ణ ప్రసాద్, కిషోర్ కుమార్,శ్యామల, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

# రిలయన్స్ సీబీజీ ప్లాంట్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో బంజర భూముల్లో సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని రిలయన్స్ ప్రతినిధులకు సూచించారు. ఈ క్రమంలో ప్రకాశం, పల్నాడు జిల్లాల కలెక్టర్లతో భూకేటాయింపుల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయానికి అనుకూలంగా లేని బంజర భూములను గుర్తించాలని కోరారు. ప్లాంట్లను ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం చేకూరుతుందని తెలిపారు. ఈసందర్భంగా రిలయన్స్ ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ సీబీజీ ప్లాంట్ల ఏర్పాటుకు కావాల్సిన భూ అనుమతులకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో కూడా చర్చించినట్లు తెలిపారు. క్లీన్ ఎనర్జీ దిశగా ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే మొదటి స్థానంలో నిలపడానికి సంబంధించి రిలయన్స్ సంస్థకు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హామీ ఇచ్చారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా వ్యాపార అనుకూలమైన ఇండస్ట్రియల్ పాలసీని తీసుకొచ్చామని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో ప్లాంట్ల నిర్మాణం వెంటనే ప్రారంభించాలని, దానికి అవసరమైన భూ కేటాయింపులు, మౌలికవసతులతో పాటు అవసరమైన అన్ని ఏర్పాట్లనూ చేసి రిలయన్స్‌కు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. సీబీజీ ప్రాజెక్టుల నిర్మాణం తో రాష్ట్రంలో 2.5 లక్షల నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని తెలి పారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ డిజిటల్ ప్లాట్‌ఫాం ద్వారా అన్ని అనుమతులు వేగంగా మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

# నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

## - ఏపీ మారి టైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య



కొండపి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ ప్రజలకు ఏపీ మారి టైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ౼% శివరాత్రి పర్వదినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక భావనతో ఉపవాసం ఉండి పవిత్రంగా జరుపుకుంటారన్నారు. పరమేశ్వరుని అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని సత్య ఆకాంక్షించారు. శివ పార్వతుల కళ్యాణం లోక కళ్యాణమని, ఉపవాసాలు, రాత్రిపూట జాగారాల తో ఆ పరమ శివుడిని పూజిస్తే ప్రజలందరికీ మంచి జరుగుతుందని తెలిపారు. తెలుగు ప్రజలతో పాటు దేశమంతా జరుపుకునే అతి ముఖ్యమైన పండుగలలో మహా శివరాత్రి ఒకటి అని, హరహర మహాదేవ.. శంభో శంకర అంటూ భక్తుల నినాదాలతో దేవాలయాలు మార్మోగుతూ ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందన్నారు. శివపార్వతుల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు సత్య తెలిపారు.

# జనసేన పార్టీలో చేరిన కార్పొరేటర్ మస్తానమ్మ



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరపాలకసంస్థ పరిధిలోని సంతనూతలపాడు మండలం పేర్నమిట్టకు చెందిన 42 డివిజన్ కార్పొరేటర్ నూక తోటి.మస్తానమ్మ, ఈశ్వర్ రావు దంపతులు తాడేపల్లిలోని జనసేన పార్టీ కార్యాలయంలో డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో మంగళవారం సాయంత్రం జనసేన పార్టీలో చేరారు. అదేవిధంగా పేర్నమిట్ట పరిధిలోని ఒంగోలు నగరపాలక సంస్థ 39వ డివిజన్ వైసిపి కార్పొరేటర్ గోలిలక్ష్మి తిరుపతిరావు దంపతులు కూడా డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. మాజీమంత్రి రాష్ట్ర జనసేన పార్టీ నేత బాలినేని శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో జనసేన పార్టీ యువ నేత బాలినేని ప్రణీత్ రెడ్డి ఆధ్వర్యంలో వీరు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమక్షంలో ఆయన వీరికి జనసేన పార్టీ కండువాలను వేశారు.

# గొట్టిపాటి లక్ష్మీ చొరవతో ఆవులమందకు ట్రాక్టర్

## గ్రామ సచివాలయానికి ట్రాక్టర్ అప్పగింత, గ్రామస్తులు హర్షం

కురిచేడు, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ సహకారం తో మండల పరిధిలోని ఆవులమంద గ్రామానికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా ట్రాక్టర్‌ను కేటాయించారు. మంగళవారం మహేంద్ర షోరూం ప్రతినిధులు గ్రామ సచి వాలయం సెక్రటరీ మధుకు ట్రాక్టర్‌ను అంద జేశారు. పంచాయతీ పరిధిలోని చెత్తా చెదారం తరలింపుకు ఈ ట్రాక్టర్‌ను వినియోగిస్తారు. ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మి ప్రత్యేక చొరవతో ఆవులమంద గ్రామాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని గ్రామ స్వచ్ఛతకు శ్రీకారం చుడుతూ చెత్తను తరలించే ట్రాక్టర్‌ను



కేటాయించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ గొట్టిపాటి లక్ష్మికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జిల్లాలో పేరుగాంచిన ప్రముఖ మహిమాన్విత పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం మహాశివరాత్రి సందర్భంగా సర్వాంగ సుందరంగా పచ్చని పందిర్లు, విద్యుత్ వెలుగులు, రకరకాల రంగులతో శోభాయమానంగా అలంకరణ చేశారు. ఈ సందర్భంగా మహాశివరాత్రికి భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరి రాజు నరసింహబాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆది నారాయణ తెలిపారు.మిట్టపాలెం గ్రామంలో కొమ్మినేని వంశీయులయిన నారాయణస్వామి సమీపంలో నారకొండ ప్రాంతంలో తిరుగుతూ తపస్సు చేసేవారని మిట్టపాలెం గ్రామంలో సజీవసమాధి అయిభక్తులచే పూజలు అందుకుంటూ కోర్కెలు తీర్చే దేవతామూర్తిగా వెలిశారు. ప్రతి ఆదివారం స్వామివారికి అభిషేకం పంచామృత అభిషేకం పూజలు గోపూజా కార్యక్రమం తదుపరి మహానైవేద్యం సాయం త్రం పల్లకి సేవ రథోత్సవం నిర్వహిస్తూ సరిహద్దు జిల్లాలు పరిసర గ్రామాల నుండి అధికసంఖ్యలో భక్తులు నారాయణ స్వామిని దర్శించుకుని పొంగళ్ళు పెట్టుకుని మొక్కుబడులు చెల్లించడం ఆనవాయితీ, ఆషాడ బహుళ సప్తమి రోజున నారాయణ స్వామి ఆరాధన అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. వివిధ వాహనాలపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మహా విష్ణువు శ్రీనారాయణస్వామి గ్రామోత్సవం నిర్వహించి మహాశివ రాత్రి పర్వదినంన ప్రత్యేక పూలఅలంకరణ చేసిన హంస వాహనంపై స్వామివార్లను మిరుమిట్లుగొలిపే బాణ సంచా పేలుళ్ల తప్పెట్లు వాయిద్యాలతో ఊరేగిస్తారు.

# మహాశివరాత్రి సందర్భంగా శివక్షేత్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు



అద్దంకి, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివక్షేత్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చారిత్రక నేపథ్యం కలిగిన మణికేశ్వరం, మల్లేశ్వరస్వామి, పట్టణంలోని గంగా పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి (పాతశివాలయం), వింధ్యావాసిని సమేత నగరేశ్వరస్వామి, భద్రకాళీ సమేత కమతేశ్వరస్వామి, ధన్వంతరి దత్తపాదుకా క్షేత్రం, శ్రీమాధవస్వామి ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మణికేశ్వరం మల్లేశ్వరస్వామి ఆలయం వద్ద ఈఓ గుంటుపల్లి వాసు ఆధ్వర్యంలో అర్చకులు నడింపల్లి లక్ష్మీనారాయణ నేతృత్వంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఐటీడీపీ నేత షేక్ కరిముల్లా ఇతర గ్రామస్తుల అధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు. అద్దంకి సీఐ ఏ.సుబ్బరాజు నేతృత్వంలో వాహనాల నియంత్రణ, భక్తుల భద్రత పర్యవేక్షిస్తున్నారు. భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైతే అద్దంకి..మేదరమెట్ల నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజరు బెల్లం రామ్మోహనరావు తెలిపారు.పట్టణంలోని పాతశివాలయం వద్ద 25వ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు ట్రస్టీ చిన్ని రామలింగేశ్వరరావు, అర్చకులు కంఠంరాజు శంకరరావు తెలిపారు. ఉదయం విఘ్నేశ్వరపూజ, మహన్యాసపూర్వక ఏకాదశ. రుద్రవారాభిషేకం, ప్రయాగనది జలాలతో, పంచామృతాభిషేకం నిర్వహిస్తారు. మధ్యాహ్నం శివపార్వతులు శాంతి కళ్యాణం, అన్నప్రసాద వితరణ జరుగుతుంది. రాత్రి లింగోద్భవకాలంలో రుద్రాభిషేకం నిర్వహిస్తారు. 27వ తేదీ ప్రత్యేక వాహనంపై దేవేరులకు నగరోత్సవం గావిస్తారు. కోలాటం, చెక్కభజనతో ఈ ఊరేగింపు జరుగుతుంది. ఆలయాలకు వచ్చిన భక్తులకు దాతల సహకారంతో ప్రసాద వితరణ జరుగుతుంది.

# మహిమాన్వితులు కేదారేశ్వరుడు




కర్లపాలెం, మేజర్‌న్యూస్: మహిమాన్వితుడు భక్తుల కోరికెలు తీర్చే కల్ప తరువు శ్రీ బదరి కేదారేశ్వరాదని ఆలయ ప్రధాన అర్చకులు మామిడాల వాసుదేవశాస్త్రి అన్నారు. కర్లపాలెం అగ్రహారంలోని శ్రీ గంగా గౌరీ సమేత బదరి కేదారేశ్వరస్వామి శివాలయం శివరాత్రి వేడుకలకు దేవాలయం ముస్తాబైనది.ఈ శివాలయం 90 సంవత్సరాల ఘన చరిత్ర కలిగి ఉంది.స్వామి వారిని నమ్ముకొని దర్శించుకున్న వారి కోరికలు తీరుతాయని భక్తులు చెబుతుంటారు.సంతానము లేని వారికి సంతానం కలగడం ,వివాహం కానీ వారు స్వామి వారిని దర్శించుకున్న తరువాత వివాహాలు,సంతానం కలిగాయని భక్తులు చెబుతుంటారు.మాఘమాసం, కార్తీక మాసం సమయాలలో శివనామ స్మరణ,విశేష పూజలు, అభిషేకాలు జరుగుతుంటాయని ,మండల కాలం పాటు దాతల సహకారంతో, శివనామ స్మరణతో 300 మందికి పైగా స్వాములు,భక్తులకు చద్ది కార్యక్రమం జరుగుతుంది.శివరాత్రి సందర్భంగా బుధవారం రాత్రి ఏక రుద్రాభిషేకం, పంచామృతాభిషే కాలు జరుగుతాయని వాసుదేవశాస్త్రి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పరిమి రామకృష్ణశాయిబాబా,అట్ల సుబ్రహ్మణ్యం రెడ్డి, దేవరకొండ నాగేశ్వరరావు,వారి వెంకటకృష్ణారెడ్డి,పులుగు శ్రీనివాసరెడ్డి,అట్ల బాల భాస్కరరెడ్డి పాల్గొన్నారు

# కుందేరు వాగు ఆక్రమణ తొలగింపు చర్యలు



బాపట్ల, మేజర్‌న్యూస్: కుందేరు వాగు ఆక్రమణల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో కుందేరు వాగు ఆక్రమణలు తొలగించడానికి తీసుకోవాల్సిన చర్యల పై రెవెన్యూ ,డ్రైనేజ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుందేరు వాగు జిల్లాలో బాపట్ల, చీరాల, చిన్నగంజాం, వేటపాలెం మండలాలలో ప్రవహిస్తుందన్నారు. ఆయా మండలాల్లోని కుందేరు వాగు సర్వే పై తాసిల్దార్లను ఆరా తీశారు. కుందేలు వాగు బాపట్ల మండలంలో 97.20 ఎకరాలు, చీరాల మండలంలో 267 ఎకరాలు, చినగంజాం మండలంలో 460 ఎకరాలు, వేటపాలెంలో 650 ఎకరాల విస్తీర్ణంలో ఉందన్నారు. వాగుకు ఇరువైపులా ఆక్రమణలు తొలగించుటకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. వాగుకు ఇరువైపులా ఉద్యానవన పంటలు, వ్యవసాయ పంటలు వేసిన వారితో మాట్లాడి వాటిని తొలగించుటకు చర్యలు తీసు కోవాలని తెలిపారు.వాగుపై కట్టడాలు ఉన్నాయెడల వారికి నోటీసులు ఇచ్చి ఖాళీ చేయుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కుందేరు వాగులో ఉన్న చెట్ల వేలం పై సంబంధిత డ్రైనేజీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను ఆరా తీశారు. చెట్ల వేలంను త్వరితగతిన పూర్తి చేసి వాటిని తొలగించాలని ఆయన ఆదేశించారు. వేలం ద్వారా వచ్చిన నిధులను కాలువ మరమ్మత్తులకు ఖర్చు చేయాలని సూచించారు. జిల్లాలో కుందేరు వాగు ఆక్రమణల తొలగింపు చర్యలను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, డ్రైనేజ్ శాఖ ఇంజనీర్ మురళి కృష్ణ, బాపట్ల తహసిల్దార్ సలీమా, చీరాల తహసీల్దార్ గోపికృష్ణ, చిన్నగంజాం తాసిల్దార్ ప్రభాకర్ రావు, వేటపాలెం తాసిల్దార్ శివపార్వతి పాల్గొన్నారు.

# ఆలపాటికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి




రేపల్లే, మేజర్‌న్యూస్: ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కి మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని టీటీడీ బోర్డు మెంబర్ రేపల్లె నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు జంగా కృష్ణమూర్తి అభ్యర్థించారు . మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జంగా మాట్లాడుతూ 27వ తేదీ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జరిగే పోలింగ్లో గ్రాడ్యుయేట్లు, మేధావులు, విద్యావంతులు, సీనియర్ సిటిజన్లు, ప్రభుత్వ ఉద్యోగ .ఉపాధ్యాయులు, ప్రైవేట్ రంగంలోని ఉద్యోగులు, మహిళలు, నిరుద్యోగులు, కార్మికులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సకల జనుల ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు.గత ఐదేళ్ల పాలనలో యువత, ఉద్యోగులు, పెన్షనర్లు, వ్యాపారులు, రైతులు, మహిళలు, నష్టపోయారు అన్నారు. కాలేజీలు, యూనివర్సిటీలు, ప్రైవేటు విద్యాసంస్థలు, ఎయిడెడ్ విద్యాసంస్థలు, దెబ్బతిన్నాయన్నారు. జరుగుతామన్న హామీపై మాట తప్పి మడమనీ, గ్రూప్ వన్ పరీక్షలు అవినీతిమయం చేశారన్నారు. కమిషన్ల కోసం పరిశ్రమలపై దాడులు చేసి పెట్టుబడులను పొరుగు రాష్ట్రాలకు తరిమి వేసిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. పట్టభద్రులలో నిరుద్యోగం 24 శాతం పెరిగి దేశంలో మొదటి స్థానంలో ఉందన్నారు. రైతు రుణమాఫీ, పసుపు కుంకుమ, రద్దు చేశారన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ వంటి విద్యా పథకాలకు 6000 కోట్ల రూపాయలు బకాయి పెట్టారని ఆయన ఆరోపించారు. అవినీతితో రాష్ట్ర ఖజానాను దివాలా తీయించి ఉద్యోగులు పెన్షనర్లకు సకాలంలో జీతాలు ఇవ్వలేని పరిస్థితి గత ప్రభుత్వంలో జరిగిందన్నారు . 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాలు కల్పించగల ప్రజా రాజధాని అమరావతిని దగ్ధం చేశారన్నారు. రివర్స్ టెండర్రింగ్ తో పోలవరాన్ని ముంచారని, ప్రజల ధన మాన ప్రాణాలకు ఆస్తులకు రక్షణ లేని టెర్రరిస్టు పాలన గత ఐదు సంవత్సరాల్లో సాగిందన్నారు. ఈ క్లిష్ట పరిస్థితిలో అధికార%శీ% లోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం కేంద్రం తోడ్పాటుతో అగాధంలో ఉన్న రాష్ట్రాన్ని ఒడ్డుకు చేర్చి తెలుగువారిని అగ్రస్థానంలో నిలబడమే లక్ష్యంగా స్వర్ణాంధ్ర విజన్ 2047 ను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. పట్టభద్రుల ప్రగతి కోసం ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు అఖండ విజయం చేకూర్చాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్, కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ నీటి సంఘాల చైర్మన్ మురళీధర్ రావు పంతాని, రాష్ట్ర టిడిపి కార్యదర్శి జి శ్రీనివాసరావు,వైధర్మ తేజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటు పోల్ అయ్యేవిధంగా ఒక్కరూ కృషి చేయాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గంలో మంగళవారం మాజీ మంత్రి,వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు 5 మండలాల లో విస్తృతంగా పర్యటించి నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్నారు.ప్రతి సమావేశంలోఈ నెల 27వ తేదిన జరుగు ఎమ్మెల్సీ ఎన్నికలు కు సంబందించి బూత్ లో అనుసరించ వలసిన విధి విధానాలును తెలియజేశారు. భట్టిప్రోలు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో,అమర్తలూరు లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం,చుండూరు లో బాబు కల్యాణ మండపం,కొల్లూరు లోని ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్,వేమూరు లో తెలుగుదేశం పార్టీ ఆఫీస్ లో కూటమి నాయకులు మరియు బూత్ ఏజెంట్ లతో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ పోల్ మానేజ్మెంట్ కరెక్ట్ గా చెయ్యాలన్నారు.ఏగ్రామం లో ఎన్ని ఓట్లు వున్నాయి,ఎంతమంది ఓటు వేయడానికి వచ్చారు. ఇంకా రావాల్సిన వాళ్ళు ఎంతమంది ఉన్నారు అనేది గ్రామ స్థాయి నాయకులు భాద్యత తీసుకొని పోలింగ్ బూత్ వద్దకు తీసుకొని వచ్చి ఓటు వేయించే భాద్యత తీసుకోవాలని సూచించారు.వేమూరు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో ఓటింగ్ పోల్ అవ్వాలన్నారు. మంచి మెజారిటీ మన నియోజకవర్గం నుండి రావాలని ఎందుకు ప్రతి ఒక్కరూ మరో 48 గంటలు కష్టపడి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గారికి(1)మొదటి ప్రాధాన్యత మీద ఓట్ వేసి గెలిపించి శాసన మండలి కి అత్యధిక మెజారిటీతో పంపాలని ఆనందబాబు కోరారు. భట్టిప్రోలు కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు మమ్మనేని వెంకటసుబ్బయ్య, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయి బాబా,మండల పార్టీ కన్వీనర్ వాకా ఆనంద శేషుబాబు, మండల మాజీ వైస్ ఎంపీపీ ఎడ్ల జయసిలరావు, భట్టిప్రోలు గ్రామ పార్టీ అధ్యక్షులు కుక్కల వెంకటే శ్వరరావు,నాయకులుయర్రంశెట్టి కరుణశ్రీనివాసరావు, రాయన ప్రసాదరావు, వేములపల్లి జగన్నాధరావు, మోటూరు పుణ్య శ్రీనివాసరావు, వామనపల్లి కోటేశ్వర రావు,మాచర్ల నాగరాజు అత్తులూరి బాలకృష్ణ,వేమూరు నియోజకవర్గంలోని ఆయా మండలాల సమావేశంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రకృతి సోయగాల అందాల కోన 'భైరవకోన'




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రకృతి అందాలను సంతరించుకుని రెండు ఎత్తైన కొండల మధ్య నుండి నయాగరా జలపాతం తలపించే జలపాతం ఒకే రాతిలో 8 శివాలయాల కళానైపుణ్యంతో భక్తులకు పర్యాటకు లకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే ప్రముఖ పర్యాటక శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న భైరవకోన మహాశి వరాత్రి పండుగకు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి, నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు ఆధ్వర్యంలో విశేష అలంకరణలో ముస్తాబైం ది. భైరవకోన ఆరవ శతాబ్దానికి చెందినట్లు ఇక్కడ శ్రీత్రిముఖ దుర్గభర్గులేశ్వరస్వామి, నగరేశ్వరస్వామి, కాలభైరవేశ్వరస్వామి, శశి, కాశీవిశ్వేశ్వర, రామేశ్వర, మల్లికార్జున, పక్షమాత, అష్టకాల ప్రచండ భైరవలిం గాలు ప్రతి లింగానికి ఇరువైపులా ద్వారపాలకులు అదే విధంగా బ్రహ్మ, విష్ణుమూర్తి, మహేశ్వరుడు దేవతా మూర్తులను అద్భుతంగా శిల్పకళా ఉట్టిపడేలా ఒకేరాతి మీద చెక్కడం విశేషం. భైరవకోన జలపాతంలో స్నానా మాచ రిస్తే పుణ్యఫలాలు అని భక్తుల పర్యాటకుల విశ్వాసం, ఇక్కడ ఎత్తైన ఆంజనేయస్వామి విగ్రహాన్ని దర్శించు కుని పూజలు చేస్తుంటారు.భైరవకోన కొండల మీద అనేక కొలనులు భైరవకోన నుండి అనుమల కొండ వరకు సొరంగ మార్గం ఉన్నట్లు పూర్వీకుల సమాచారం. భైరవ కోనలో జలపాతం వద్ద సంవత్సరం పొడవునా ప్రవ హిస్తు ఉడటం విశేషం. భైరవకోనలో కాకులు కనిపిం చకపో వడం వింత పరిణామం. భైరవకోన మండలకేం ద్రమైన సిఎస్ పురానికి 26కిలోమీటర్లు ఉండగా నెల్లూ రుజిల్లా ఉదయగిరి, సీతారామపురం అదేవిధంగా కనిగిరి, పామూరు, సిఎస్ పురం నుండి భక్తులు పర్యా టకుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతు న్నది. అంతేకాకుండా కార్తీకమాసంలో భక్తులు నిత్యం భైరవకో నలో కార్తీకదీపాలు వెలిగించి పూజలు చేస్తుంటారు. కార్తీకపౌర్ణమి,మహాశివరాత్రి సందర్భంగా వేలాది మంది భక్తులు తరలివచ్చి పూజలు చేయడం విశేషం. ఇక్కడ అతిథిగృహాలు,అటవీశాఖ ఎకోటూరిజం, గురుసదన్ ట్రస్టు అతిథిగృహం ఉన్నాయి. ప్రతి రోజూ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. మహాశివరాత్రి రోజున వివిధ సామాజిక వర్గాలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తారు.

## నేటి నుంచి ఉపాస్ హార్ట్ కేర్‌లో ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభం

### అతిథులుగా మంత్రి స్వామి, ఎమ్మెల్యే దామచర్ల, సత్యలు రాక

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ వైద్య సేవ ఆరోగ్యశ్రీ వైద్య సేవలు నేటి నుంచి ఉపాస సూపర్ స్పెషాలిటీ హార్ట్ కేర్ హాస్పిటల్ నందు ప్రారంభం అవుతున్నట్లు హాస్పిటల్ డైరెక్టర్స్ మంగళవారం తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ విభాగాన్ని బుధవారం నాడు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీబాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు, సంతనూతలపాడు శాసన సభ్యులు బిఎన్ విజయ్ కుమార్, రాష్ట్ర మారీ టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఒంగోలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె. నాగేశ్వరరావులతో లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇక మీదట ఉపాస్ హాస్పిటల్ నందు ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలందరూ ఆరోగ్య శ్రీ సేవలను ఉపయోగించుకొని అత్యుత్తమ వైద్యాన్ని పొందగలరని ఆశిస్తున్నట్లు హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్ జి. ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ కె. అనిల్ కుమార్, డాక్టర్ ఏ. శ్రీనివాసరావులు, ఒక ప్రకటనలో తెలియజేశారు.

## క్రీడల వల్ల స్నేహభావం పెరుగుతోంది

### క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి

### రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలను ప్రారంభించిన కన్నా రజిని



పొదిలి, మేజర్‌న్యూస్ : క్రీడల వల్ల స్నేహబంధం పెరుగుతాయని జనసేన పార్టీ అధికార ప్రతినిధి కన్నా రజిని అన్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మంగళవారం స్థానిక దర్శి రోడ్‌లోని ఆర్టీసీ ప్రాంగణంలో జనసేన పార్టీ నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి మహిళ కబడ్డీ పోటీలను ఆమె ప్రారంభించారు. తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెలిశెట్టి విజయ గౌరీ, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు, ఆస్తులను పరిరక్షించాలి

### రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను పరిష్కరించాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో సిసిఎల్ జయలక్ష్మీ ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ భూములు, ఆస్తులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులపై ఉందని సి.సి.ఎల్.ఏ జయలక్ష్మి తెలిపారు. రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆమె మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా నుంచి కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాతో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ హాజరయ్యారు. ప్రభుత్వ భూములన్నిటినీ పూర్తి స్థాయిలో గుర్తించడానికి రీసర్వే చేయాలని జయలక్ష్మి ఆదేశించారు. రీ సర్వే చేస్తున్న సిబ్బంది సకాలంలో హాజరయ్యేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవెన్యూ సదస్సుల్లో నమోదైన దరఖాస్తులను ఈ నెలాఖరులోగా పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంపై నమోదయ్యే అర్జీలను పునఃపరిశీలన చేయాలన్నారు. భూముల రీ సర్వే, తదితర రెవెన్యూ అంశాలపై కలెక్టర్లతో ఆమె చర్చించారు. నిరభ్యంతర ప్రభుత్వ భూములలో నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారికి జీవో నెంబరు.30లోని నిబంధనలకు లోబడి క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు, సర్వేశాఖ సహాయ సంచాలకులు గౌస్‌బాషా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పేస్ ఎన్‌ఆర్ ఒలంపియాడ్ స్కూల్లో సైన్స్ ఎగ్జిబీషన్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని పేస్ ఎన్.ఆర్ ఒలింపియాడ్ పాఠశాలలో మంగళవారం జరిగిన సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. మండల విద్యాధికారి కిషోర్ బాబు ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించారు. విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలను ఆసక్తిగా ఆయన తిలకించారు. శాస్త్రీయ దృక్పథాన్ని మరింతగా పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. డివిజనల్ పి.ఆర్.ఓ. దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీసేలా ఈప్రదర్శనను నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.పాఠశాల డైరెక్టర్ పి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ కళ్యాణి,ఉపాధ్యాయులు,బోధనేతరసిబ్బంది పాల్గొన్నారు.

## నూరు శాతం రికవరీ పూర్తి చేయాలి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : ఎస్‌హెచ్‌జి గ్రూపులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలలో రికవరీ నూరు శాతం పూర్తి చేయాలని ఏరియా కోఆర్డినేటర్ అన్నారు. మంగళవారం వెలుగు కార్యాలయంలో మండల సమైక్య సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశం మండల సమైక్య అధ్యక్షురాలు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఐఎఫ్ మండలంలో కోటి 20 లక్షలు రన్నింగ్ జరుగుతుందని నెలకు దాదాపు 7 లక్షల వరకు రికవరీ జరుగుతుంది అన్నారు. శ్రీనిధి 20 24- 25 ఆర్థిక సంవత్సరానికి గాను ఆరు కోట్లు ఉందని దానిలో 90 శాతం పూర్తయిందన్నారు ఉన్నటి పదము కింద ఎస్సీ, ఎస్టీ గ్రూపులకు సుమారు 12 లక్ష రూపాయలు వివిధ పథకాల కింద ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్‌ఆర్‌ఎల్‌ఎం క్రింద లోకోస్ సర్వే సమగ్రంగా జరుగుతుందని దాదాపు 500 పేర్లు తప్పులు ఉండగా వాటి డిలీట్ చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రూప్ యొక్క వివరాలు ఆన్లైన్లో పొందపంచడం జరుగుతుందన్నారు. తప్పులు ఉంటే ఇప్పుడే సరి చేసుకోవాలని ఆన్లైన్ అయిన పిదప మార్చుకోవడం కుదరదు అన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం విజయ్ కుమారి, సీసీలు సుధాకర్, రామారావు, ఝాన్సీ రాణి, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లా ప్రజలకు కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ప్రజలు జరుపుకోవాలని ఆయన కోరారు. సృష్టి లయకారుడు, బోళా శంకరుడు, పరమశివుని అనుగ్రహం ఈ రాష్ట్ర ప్రజలకు ఉండాలని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆకాంక్షించారు.

## ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక భావనతో ఉపవాసం ఉండి పవిత్రంగా జరుపుకుంటారన్నారు. పరమేశ్వరుని అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

## మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్



కందుకూరు రూరల్, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి సందర్భంగా మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గం వైఎస్‌ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మహా శివరాత్రి పండుగలో ఉపవాసం, శివునిపై ధ్యానం, ఆత్మపరిశీలన, సామాజిక సామరస్యాన్ని పాటిస్తూ భక్తి ప్రవత్తులతో శివాలయాలలో జాగరణ పాటించు భక్తులకు ఆ పరమశివుని ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని అన్నారు.

# నేడు మహాశివరాత్రికి 'రామతీర్థం' ముస్తాబు

**రేపు రామతీర్థంలో గంగా బాలత్రిపుర సుందరి సమేత మోక్ష రామలింగేశ్వరస్వామి కళ్యాణం**

**ఏర్పాట్లను పరిశీలించిన దేవస్థాన కార్యనిర్వాహణాధికారి రజినికుమారి**

చీమకుర్తి, మేజర్‌న్యూస్: దక్షిణ కాశీగా పేరొందిన పవిత్ర పుణ్యక్షేత్రమైన 'రామతీర్థం' మహాశివరాత్రికి ముస్తాబయింది. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా రామతీర్థంలో శ్రీ గంగ బాలా త్రిపుర సుందరి సమేత మోక్ష రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ఉదయం 8 గంటల నుండి విగ్నేశ్వర పూజ, అభిషేకాలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలు రాత్రి 8 గంటల నుండి శ్రీ స్వామివారి లింగోద్భవకాలము నందు ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ ఆధ్వర్యంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము, బిల్వార్చన అమ్మవారికి నవావరణ పూజాదులు, సహస్ర నామార్చనలు జరగనున్నాయి.

**ఏర్పాట్లను పరిశీలించిన దేవస్థాన ఈ.వో**

నేడు మహాశివరాత్రికి రామతీర్థం పుణ్యక్షేత్రానికి భారీ సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తుల సౌకర్యార్థం చేసిన ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వాహణాధికారి రజనీ కుమారి, ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, చక్రవర్తి లు పరిశీలించారు. 27వ తేదీ గురువారం 8 గంటల నుండి శ్రీ గంగ బాలాత్రిపురసుందరి సమేత మోక్ష రామ లింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని దేవస్థాన ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్స్ తెలియజేశారు.

**స్థల ప్రాస్తశ్యం**

రామతీర్థం పుణ్యక్షేత్రానికి పురాతనమైన చరిత్రతో పాటు భక్తులు నమ్మకాన్ని వమ్ము కానివ్వకుండా మోక్షాలు పొందే పుణ్యక్షేత్రంగా పేరొందింది. ఈ పుణ్యక్షేత్రంలోని శివలింగాన్ని సాక్షాత్తు శ్రీరామచంద్రుడు ప్రతిష్టించినట్లు చరిత్రకారులు నేటి యుగానికి తెలియపరుస్తుంటారు దేవస్థాన పరిధిలోని పవిత్ర పుణ్య స్థానాలు ఆచరించడానికి దేవస్థానం వెనుక భాగంలో కోనేరు ఉన్నది ఈ కోనేరుకు కూడా చరిత్ర ఉన్నట్లు భక్తులు విశ్వసిస్తుంటారు. శ్రీరామచంద్రుడు శివలింగాన్ని ప్రతిష్టించే సమయంలో శివలింగాన్ని అభిషేకించేందుకు రామబాణంతో కోనేరును త్రవ్వడంతో రామతీర్థం గా పేరు వచ్చిందని, కోనేరు జలాలకు అత్యంత మహిమ శక్తులు ఉంటాయని భక్తుల నమ్మకం. ఈ కోనేరులో స్నానం చేస్తే సర్వ రోగాలు నివారణ అవుతాయని, కోనేరులోని మట్టిని శరీరానికి తగిలితే విభూదిగా మారుతుందని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తుంటారు...




**దేవస్థానములో నూతన నిర్మాణాలకు దాతలు సహకరించండి**

శ్రీ మోక్షరామలింగేశ్వరస్వామి దేవస్థానంలో నూతన నిర్మాణాలకు దాతలు సహకరించాలని దేవస్థాన ధర్మకర్తలు, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కోరారు.

1. కోనేరు పునర్నిర్మాణ పనులు  పనులు.
2. క్యూలైన్లపై రేకుల రక్షణ.
3. దేవస్థాన కార్యాలయ నిర్మాణం.
4. శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయము, శ్రీ బదరి నారాయణస్వామి దేవాలయం, సూర్య దేవాలయము పున నిర్మాణం.
5. నక్షత్ర వనం పెంచుట.

## ముగిసిన అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: జ్ఞాన జ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ కోర్స్ శిక్షణ తరగతుల కేంద్రాన్ని సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ అధికారి బిల్లా మోజేష్ తనిఖీలు నిర్వహించారు. అంగన్వాడి కార్యకర్తలు ఎంతో శ్రద్ధగా కృత్యాల ద్వారా నేర్చుకున్న సామర్థ్యాలను అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు అందించినప్పుడే ట్రైనింగ్ యొక్క లక్ష్యాలు నెరవేరుతాయని ఏ ఎమ్ఓ బి. మోజేష్ అన్నారు. ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు మాట్లా డుతూ అంగన్వాడి పిల్లలకు ఆట, పాట, మాటలు, కృత్యాల ద్వారా అద్భుతమైన విద్యాబోధనను అందించ డం ద్వారా చిన్నారులకు సులభంగా అర్థమవుతుం దన్నారు. కోర్స్ డైరెక్టర్ మండల విద్యాశాఖ అధికారి-1 ఆరు రోజులు జరిగిన జ్ఞాన జ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ కోర్సు శిక్షణలో పిల్లలు ఐదు రకాల అభివృద్ధిలను సాధి. స్తారని టి.యు. మనోరంజని అన్నారు. ఎఫ్.ఎల్.ఎన్ యొక్క లక్ష్యాలను నెరవేర్చటమే ఈ ట్రైనింగ్ యొక్క ముఖ్య ఉద్దేశమని మండల విద్యాశాఖాధికారి ఎన్. విజ య శ్రీ పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ ఎస్ ఎంవి రాజు పాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.విజ య భాస్కర్ రెడ్డి, డిఆర్పీలుగా వై.గుడారు వెంకయ్య ఉన్నారు.

## భక్తులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం అదేవిధంగా ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన సందర్శనకు వచ్చు భక్తులకు మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మండలంలోని కోవిలంపాడు పంచాయతీ ప్రముఖులు, మండల టిడిపి సీనియర్ నాయకులు అమడసాని బాలకేశవరెడ్డి, ఆర్.కె.వలి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరమేశ్వరుని కరుణా కటాక్షం పొంది శ్రీనారాయణస్వామి, శ్రీత్రిముఖదుర్గ భైరవేశ్వరస్వామి ఆశీస్సులతో మహాశివరాత్రి పండుగను విజయవంతంగా ఆనందంగా జరుపుకోవాలని బాలకేశవరెడ్డి, వలి అన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు దద్దాల



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని కనిగిరి నియోజకవర్గం ప్రజలకు వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ పార్వతీ పరమేశ్వరుల దీవెనలతో అందరు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు మహాశివరాత్రి వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు మహాశివరాత్రి వేడుకలు ఘనంగా మంగళవారం నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు మహాశివరాత్రి గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ లక్ష్మి, పర్వీన్ రిహానా, సువర్ణ మంజు అంజలి, రేఖ, కమునిసా, శైలజ, రసీదా, హనీష్మ, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అపోహలు వీడండి కోడి మాంసం తినండి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: చికెన్ అందరూ తినండి, అపోహలు వద్దు, ఎలాంటి హాని లేదని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. చికెన్, కోడి గ్రుడ్లు మేళా కార్యక్రమం మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలోని కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న పార్కింగ్ ప్రదేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్, జిల్లా అధికారులు హాజరయ్యారు. చికెన్ తో తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను అధికారులు తినడమే గాకుండా అందరూ ధైర్యంగా తినాలని సూచించారు.అపోహలు మాని ఎంతో విలువైన ప్రోటీన్ లు ఉండే చికెన్ తినాలని కలెక్టర్ చెప్పారు. చికెన్ తినడం వల్ల జీబీఎస్ వ్యాధి శోకదని, ఎలాంటి అనారోగ్యం ఉండదన్నారు. అందరికీ ఆదర్శంగా ఉండాలని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అత్యధికమైన వేడిలో ఉడికించడం ద్వారా బ్యాక్టీరియా చనిపోతుందని చెప్పారు. ప్రజలు భయపడవద్దు, అపోహలు మానండని తెలిపారు. అపోహలతో పౌల్ట్రీ వ్యాపారాలకు నష్టం వాటిల్లిందని, అవగాహనతో చికెన్ వినియోగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పౌల్ట్రీ వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికుల నిర్మూలనపై ప్రత్యేక తనిఖీలు



కనిగిరి, మేజర్‌న్యూస్: బాల కార్మికుల నిర్మూలనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక తనిఖీలు చేపట్టిన తరుణంలో బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా మంగళవారం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుబ్బారాయుడు ఆధ్వర్యంలో లేబర్ డిపార్ట్మెంట్, పోలీస్ డిపార్ట్మెంట్, ఎన్జీఒలు సంయుక్తంగా కనిగిరి పట్టణం నందు దుకాణాలు, హోటల్స్ మెకానిక్ షాపులలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుబ్బారాయుడు మాట్లాడుతూ యాజమాన్యాలు బాలల చేత పని చేయిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. అనంతరం కార్మికులు తీసుకొనే పలు రకాల గుర్తింపు కార్డులతో పాటు కార్మికుల సంక్షేమం కొరకు ప్రభుత్వం చేపట్టిన పథకాలు,వెట్టి చాకిరి నిర్మూలన పై అవగాహన కలిగించారు. 18 సంవత్సరాలు నిండని బాలల చేత పనిచేయిస్తే యజమానులపై కేసు నమోదు చేసి వారికి శిక్ష పడే విధంగా చూస్తామని అన్నారు. కార్యక్రమంలో కార్మికశాఖ అధికారులతో పాటు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, సార్డ్ సంస్థ ప్రతినిధులు సలోమి, తదితరులు పాల్గొన్నారు.

# 'ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి పాత్ర'పై విద్యార్థులకు సందేశం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు మంగళవారం పాండిచ్చేరి రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ కడెం రాముడు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన ఒకప్పుడు పందిళ్ళపల్లి గ్రామ నివాసి, పాండిచ్చేరిలో అసోసియేట్ ప్రొఫెసర్గా పనిచేసి ప్రస్తుతం పందిళ్ళపల్లి హైస్కూల్ ఓల్డ్ స్టూడెంట్స్ స్కూల్ సొసైటీ జాయింట్ సెక్రటరీ ఉన్నారు. పందిళ్ళపల్లి హై స్కూల్లో 8,9 తరగతి పిల్లలకు 'జాతి నిర్మాణంలో ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్ పాత్ర' అనే అంశంపై పిల్లలతో ఇంట్రాక్ట్ అవుతూ, నేటి పిల్లలు ఉత్తమ పౌరులుగా ఎదగడా నికి, వారిలో జాతీయ సమైక్యతను, సేవా భావాన్ని, నాయక త్వ లక్షణాలను పెంపొందించడానికి, ఉన్నత విద్య అభ్యసించడానికి, ఉద్యోగాలు పొందడానికి, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ ఏ విధంగా దోహద పడతాయో వివరించారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఆర్ఓ దోగుపర్తి సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ టి.సి.య ల్. మేనేజర్ గొరా బత్తుని జయచంద్ర, రామ బాషి, ఓల్డ్ స్టూడెంట్స్ స్కూల్ సొసైటీ అధ్యక్షులు ఊటుకూరి శ్రీమన్నారాయణ, స్టాఫ్ సెక్రటరీ బుద్ధి మోహన్ రావు, ఉమ్మిటి వేణుగోపాలరావు, గుంటూరు శివశంకర్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్స్, స్కౌట్స్ అండ్ గైడ్స్ నిర్వాహకులు కర్ల నాగేశ్వరరావు, ఎన్.సి.సి సెకండ్ ఆఫీసర్ తోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సందడిగా వివేక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని వివేక ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ వార్షికోత్సవాన్ని మంగళవారం వివేక విద్యాసంస్థల క్యాంపులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేక విద్యా సంస్థల సెక్రటరీ బండి భాస్కర రావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలన్నారు. పదవ తరగతి విద్యార్థులు సమయపాలనతో చదువుతూ మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలన్నారు. పాఠశాల సెక్రటరీ బండి భాస్కరరావు విద్యార్థులకు అందిస్తున్న విద్య సేవలు పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు చేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వివేక విద్యాసంస్థల అధినేతలు బైరెడ్డి జయరామిరెడ్డి, కల్లూరి రామిరెడ్డి, బండి భాస్కర రావు, బైరెడ్డి వెంగళరెడ్డి, బండి లక్ష్మి, డాక్టర్ హరిబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అశ్వవాహనంపై స్వామివార్ల గ్రామోత్సవం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీనారాయణ స్వామి దేవస్థానం నందు ఐదవరోజు సోమవారం రాత్రి శ్రీదేవిభూదేవి సమేత మహావిష్ణువు శ్రీనారాయణస్వామి వార్లను ప్రత్యేకంగా అలంకరించిన అశ్వవాహనంపై గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందు గా ఉభయదాతలు కనిగిరి మండలం గురవాజీపేట వాస్తవ్యులు గంగవరపు వెంకటనరసారెడ్డి(లేట్), రోశమ్మ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఉత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉభయ దాతలను దేవస్థానం ఇఓ గిరిరాజు నరసింహబాబు, ధర్మకర్త కొమ్మినేని చిన ఆదినారాయణ స్వామివారి పట్టువస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం గ్రామోత్సవం మేళతా ళాలు బాణసంచా పేలుళ్ళమధ్య నిర్వహించారు. ఈ సంద ర్భంగా దేవస్థానం ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా ఆరవరోజు మంగళవారం ఉదయం ఉభయదాతలచే దేవస్థానం అర్చకులు యం.ప్రసాదుశర్మ ఆధ్వర్యంలో వేదపండితులు గణపతిపూజ, విశేష హోమ పూజలు నిర్వహించి లఘుపూర్ణాహుతి నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఇఓ నరసిం హ బాబు, వ్యవస్థాపక ధర్మకర్త కె.చినఆదినారాయణ, ఉభ యదాతలు, దేవస్థానం సిబ్బంది, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

- సానికొమ్ము తిరుపతిరెడ్డి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మహా శివ రాత్రి పండుగను పురస్కరించుకొని మండల ప్రజలకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సాని కొమ్ము తిరుపతిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ పార్వతీ పరమేశ్వరుల దీవెనలతో అందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## పోలింగ్ మెటీరియల్ సెంటర్ ఏర్పాట్లు పరిశీలన



బాపట్ల, మేజర్‌న్యూస్: రేపు జరగనున్న గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బాపట్ల మున్సిపల్ హైస్కూల్ లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ లకు కేటాయించబడిన సిబ్బందికి తగు సూచనలు ఇచ్చి ఏర్పాట్లు పరిశీలించిన బాపట్ల ఆర్డీవో పి.గ్లోరియ.ఆమె వెంట బాపట్ల తహసీల్దార్ షేక్. సలీమా, పిట్ట లవానిపాలెం తహసీల్దార్ వెంకటేశ్వరరావు, యద్దనపూడి తహసీల్దార్ రవికుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రోబోటిక్స్ అండ్ ఏఐ వర్క్‌షాప్



కొల్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొల్లూరు లోని ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో రోబోటిక్స్ అండ్ ఏఐ వర్క్ షాప్ మంగళవారం ఆ పాఠశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా హై టాస్ రోబోటిక్స్ టెక్నాలజీ ఇండియా సీఈవో డాక్టర్ జి. రామకృష్ణ మాట్లాడుతూ నెక్స్ట్ జనరేషన్ కోసం ఉపయోగపడుతుంది.

## బుద్ధాం, గణపవరం సెక్టార్ల అంగన్వాడీలకు శిక్షణ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం ఎం వీరాజుపాలెం హైస్కూల్ లో బుద్ధాం, గణపవరం సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలకు జరుగుతున్న జ్ఞానజ్యోతి శిక్షణ తరగతులు ముగిశాయి.ఈ సందర్భంగా బాపట్ల సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ అధికారి మోజెస్ పాల్గొని ఈ శిక్షణ ద్వారా అంగన్వాడీ కార్యకర్తలు ఏమి నేర్చుకొన్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారులు టి.మనోరంజని, విజయశ్రీ, ప్రధానోపాధ్యాయులు పి.విజయభాస్కర్ రెడ్డి,డి ఆర్ పి ట్రైనర్ జమీర్,ఐసీడీస్ సూపర్వైజర్స్ శేషుకుమారి,సౌజన్య తదితరులు పాల్గొన్నారు



## ముగిసిన అంగన్వాడి కార్యకర్తల జ్ఞానజ్యోతి శిక్షణ

### శిక్షణ పూర్తి చేసుకున్న కార్యకర్తలకు సర్టిఫికెట్లు అందజేత

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల ప్రాథమిక అభ్యాసాన్ని మెరుగుపరిచేందుకు ఒంగోలు అర్బన్ రూరల్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు చేపట్టిన ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం ముగిసింది. ఒంగోలు నగరంలోని డిఆర్ఆర్ఎం హైస్కూల్లో జరిగిన అంగన్వాడి కార్యకర్తల జ్ఞాన జ్యోతి శిక్షణ ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ట్రైనర్ సుబ్బారావు, ఉపాధ్యాయులు చావర్ వెంకటరమణ మాట్లాడుతూ ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం ఎంతో చక్కగా జరిగిందని అన్నారు. మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో అందించే బోధన మరియు పౌష్టికాహారం వారి ఉజ్వల భవిష్యత్తు గురించి ఆరు రోజులపాటు శిక్షణ ఇవ్వటం జరిగిందని వారు తెలిపారు. ఆరు రోజులు శిక్షణ పూర్తి చేసుకున్న అంగన్వాడీ కార్యకర్తలకు సర్టిఫికెట్లు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి పర్య వేక్షకురాలు రమాదేవి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి: ఎస్ఐ



పొదిలి, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పర్వదినాన్ని మండల ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎస్సై వి వేమన కోరారు. మంగళవారం ఆయన స్థానిక నిర్మామహేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. దేవస్థానంలోని సీసీ కెమెరాల పనితీరు, పరిసర ప్రాంతాలను పరిశీలించి ఈవో నర్రా నారాయణరెడ్డికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మహాశివరాత్రి జాగరణ, పార్వతీ సమేత నిర్మామహేశ్వర స్వామి రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా దర్శి డిఎస్పి ఆధ్వర్యంలో సిఐ టి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మండల ప్రజలు శాంతియుత వాతావరణంలో మహాశివరాత్రి పర్వదినాన్ని జరుపుకోవాలని ఎస్సై వి వేమన కోరారు. కార్యక్రమంలో ఈవో నర్రా నారాయణరెడ్డి, స్వామి సేవకులు ఒగ్గు వెంకటరామయ్య, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామతీర్థంలో మహాశివరాత్రి ఏర్పాట్లును పరిశీలించిన ఒంగోలు డి.ఎస్.పి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: దక్షిణ కాశీగా పేరొందిన పవిత్ర పుణ్యక్షేత్రమైన రామతీర్థంలో నేడు మహాశివరాత్రికి భారీగా భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో మంగళవారం ఒంగోలు డిఎస్పి ఆర్.శ్రీనివాసరావు ఏర్పాట్లను పరిశీలించారు. డీఎస్పీ శ్రీనివాసరావు దేవస్థాన కార్య నిర్వహణాధికారి రజనీకుమారి ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, చక్రవర్తులను మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాటుచేసిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని రకాల భద్రత చర్యలు చేపడుతున్నామని, భక్తులు పోలీసుల అధికారుల సూచనలు పాటించాలని డీఎస్పీ శ్రీనివాసరావు సూచించారు.

# మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా 'కొండవేటీ ఏడుకొండలు' ఏకగ్రీవం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా 'కొండవేటి ఏడుకొండల'ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా పల్లపోతు వెంకటేశ్వర్లు, ఎన్నికల పర్యవేక్షుడిగా మువ్వల శ్రీనివాసరావులు వ్యవహరించారు. కొండవేటి ఏడుకొండలను ఆలపాటి నరసింహారావు ప్రతిపాదించగా, దుడ్డు రంగనాయకులు బలపరచడంతో కొండవేటి ఏడుకొండలను ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందీ.

**ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేస్తా: కొండవేటి**

ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం తనవంతు కృషి చేస్తానని, నిరుపేద ఆర్యవైశ్యులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని నూతనంగా ఎన్నికైన మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొండవేటి ఏడుకొండలు విలేకరులకు తెలిపారు. తన ఎన్నికల కు సహకరించిన ఆర్యవైశ్య నాయకుల అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కొండవేటి ఏడుకొండలను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు చలువాది బదరీ నారాయణ, పల్లపోతు వెంకటేశ్వర్లు, మువ్వల శ్రీనివాసులు, నూనె వెంకట సుబ్రహ్మణ్యం, కొండవేటి వడ్డికాసులు, శిద్దా సుధాకర్, మద్ది వెంకటరావు, నూనె శివ నాగేశ్వరరావు, హేమ సుందరం, ఆలపాటి నరసింహారావు, బొమ్మిశెట్టి మధు కొలిపర్తి సుందరం, చలువాది రమేష్, పి. శంకర్, నూకల సుబ్రహ్మణ్యం, ప్రకాష్ మరియు అధిక సంఖ్యలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఇస్లాంపేటలో ఉచిత వైద్య శిబిరం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కుటుంబంలో అత్యంత కీలకపాత్ర పోషించే మహిళల ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరక్టర్, దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ చెప్పారు. దోస్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఇస్లాంపేటలోని కమ్యూనిటీ హాలులో ఆస్టర్ రమేష్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మహిళా వైద్య నిపుణులతో పాటుగా వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో స్త్రీ, ప్రసూతి వైద్య నిపుణులు స్నేహ ప్రియ, చిన్న పిల్లల వైద్య నిపుణులు దీప్తి నల్లూరి, ఎముకలు కీళ్ళ వ్యాధుల నిపుణులు వెంకట రవీంద్రా రెడ్డి, శ్వాసకోశ వ్యాధుల నిపుణులు జహంగీర్ సుల్తాన్, జనరల్ మెడిసిన్ వైద్య నిపుణులు కార్తిక్ కామని వైద్య సేవలు అందించగా సూర్యశ్రీ ట్రస్ట్ నిర్వాహకులు సర్దార్, సిపిఐ నాయకులు ఎంఏ సాలార్, ఎస్డి సర్దార్, కమ్యూనిటీ హాలు సభ్యులు అబ్దుల్ రౌఫ్, మారెళ్ల సుబ్బారావు, ఎన్. శ్రీనివాస రావు, ఖాదర్ బాష, రఫీ, షేక్ కరీముల్లా, సయ్యద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: కృషి పట్టుదల విద్యార్థులకు ముఖ్యమని, చదువు విషయంలో అంకిత భావం ముఖ్యమని ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు అన్నారు. ఒంగోలు పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాల ఫేర్వెల్ ఫంక్షన్ ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఎం. రాధిక అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ ఒంగోలు పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాలకు మంచి పేరు ఉందని, అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయ బృందం ఈ పాఠశాలకు గొప్ప వరమని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఇక్కడ విద్యాబోధన జరగటం అభినందనీయం అని పేర్కొన్నారు. దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టి.వెంకటేశ్వర్ రెడ్డి, స్టాలిన్, నత్తల శ్రీనివాసరావుతో పాటు స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. సభ అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## రోజా ఒళ్ళు దగ్గరపెట్టుకొని మాట్లాడు: శ్రీపతి సతీష్



ఒంగోలు, మేజర్‌న్యూస్: రోజా ఒళ్ళు దగ్గరపెట్టు కొని మాట్లాడు, సోనియమ్మపై అవాకులు చవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని కాంగ్రెస్ పార్టీ సంతనూ తలపాడు ఇన్‌చార్జ్ శ్రీపతి సతీష్ హెచ్చరించారు. కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీపై వైసీపీ నాయ కులు రోజా, కడప సతీష్ రెడ్డి విలేకరుల సమావేశంలో వైయస్ జగన్ ధైర్యం దమ్ము తెలవాలంటే సోనియా గాంధీని అడగాలని కొంతమంది నాయకులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. వీళ్ళ వ్యాఖ్యలు సోనియమ్మను కించపరిచేటట్టు ఉన్నాయని సోనియా గాంధీని విమర్శించే స్థాయి వీళ్లది కాదని సతీష్ విమర్శించారు. జగన్ ధైర్యం గురించి అందరికీ తెలుసు అని పట్టుమని పది నిమిషాలు కూడా అసెంబ్లీలో ఉండలేకపోయారని కేవలం 11 సీట్లు ఇస్తే హోదా ఎలా ఇస్తారని తనతో ఉన్న ఎమ్మెల్యేలను ముందు గౌరవించి మాట్లాడాలని జగన్‌కు హితవు పలికారు. తాను వెళ్లకపోతే మిగిలిన ఎమ్మెల్యేలను కూడా వెళ్ళనీయకుండా ఒంటెద్దు పోకడ పోవటం ప్రజా సమస్యల మీద ప్రభుత్వాన్ని నిలదీయాల్సి వస్తే ఆ సందర్భంలో వైసీపీ సభ్యులు లేకపోవడం ప్రజాస్వామ్యం పట్ల వైసీపీ నాయకులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో ఇట్టే ప్రజలకు అర్థం అవుతుందని సతీష్ తెలిపారు.

## రైతుల ఫార్మర్ రిజిస్ట్రేషన్ పరిశీలించిన ఏడిఏ రమణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రైతులందరూ ఈనెల 28వ తేదిలోపు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కనిగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు ఇ.వి.రమణ రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని కె.అగ్రహారం, కోవిలంపాడు గ్రామాల్లో రైతుల విశిష్ట గుర్తింపు నమోదు కార్యక్రమం పరిశీలించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా రైతుసేవాకేంద్రాల పరిధిలో రైతులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించు వ్యవసాయ సంక్షేమ పథకాలకు గుర్తింపు సంఖ్య అవసరమని ఫార్మర్ రిజిస్ట్రేషన్ వలన సులభతరంగా పారదర్శకంగా వ్యవసాయ పథకాలు అందించడానికి వీలవుతుందని, మండలంలోని రైతులందరూ ఆయా రైతుసేవాకేంద్రాల్లో వ్యవసాయ సిబ్బంది దగ్గర ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఈనెల 28వతేదీ తుదిగడువు అని తెలిపారు. కార్యక్రమంలో ఏడీఏ ఇ.వి.రమణ, ఏవో సంపత్‌కుమార్, ఎఇఓ పి.శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, వ్యవ సాయ సిబ్బంది హరీష్, వెంకటరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## శ్రీశైలం బయలుదేరిన శివమాలధారణ స్వాములు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మాలధారణ చేసిన శివస్వాములు పలువురు మంగళవారం మండల కేంద్రమైన సిఎస్ పురంలోని శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం నుండి ఇరుముడులు కట్టించుకుని శ్రీశైలం భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దర్శనానికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం దేవస్థానం ఆవరణలో పీఠం నందు అర్చకులు శ్రీకృష్ణశర్మ అధ్వర్యంలో హోమ పూజలు నిర్వహించి తదుపరి ఇరుముడులు కట్టించారు. అనంతరం శివస్వాములు కోలాహలంగా శివ నామస్మరణ చేస్తూ దేవస్థానంలో ప్రదక్షిణలు చేసి శ్రీశైలం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా శివస్వాముల బంధువులతో దేవస్థానం ఆవరణ సందడి నెలకొన్నది.

## అంగాళ పరమేశ్వరి దేవస్థానంలో గణపతి పూజ



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని టంగుటూరు గ్రామంలో వెంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ అంగాళ పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వారి మహాశివరాత్రి మహోత్సవాలో భాగంగా మంగళవారం ఉదయం గణపతి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలోని అమ్మవార్ల దేవస్థానాల చుట్టు నడుమ ఆడపడుచులతో శ్రీ శ్రీ అంగాళ పరమేశ్వరి అమ్మవారికి పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, పట్టు వస్త్రాలు ఊరేగింపుగా వచ్చి ఆలయంలోని అమ్మవారికి సారెలు సమర్పించారు. అనంతరం మంగళ స్నానాలతో అమ్మవారికి శాంతి కలిగించారు.

# వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు: కలెక్టర్ మురళి

బాపట్ల, మేజర్‌న్యూస్: వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడకుండా అధికారులు జలవనులను భద్రంగా నిల్వ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు. జల వనరుల సంరక్షణ, సరఫరాపై సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. రానున్న వేసవి దృష్ట్యా ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. కృష్ణా పశ్చిమ డెల్టా పరిధిలోని తాగునీటి చెరువులన్నింటిని నూరు శాతం నింపాలన్నారు. ప్రస్తుతం విడుదలయ్యే తాగు, సాగు నీటిని చెరువులలో భద్రపరుచుకోవాలన్నారు. కృష్ణా పశ్చిమ డెల్టా కాల్వల ద్వారా వస్తున్న నీటి విడుదల గడువు ఈనెల మార్చి 15వ తేదీతో ముగియనుందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా



వ్యాప్తంగా ఉన్న 16 సిపిడబ్ల్యూఎస్ చెరువులు, 175 గ్రామాలలో ఉన్న పి డబ్ల్యు ఎస్ చెరువులన్నిటిని నూరు శాతం నింపాలన్నారు. అలాగే మున్సిపాలిటీల పరిధిలోని చెరువులను నీటితో నింపాలన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి విడుదల చేసే నీరు మార్చి 31వ తేదీతో నిలిచిపోతుందన్నారు. శ్రీశైలం డ్యాంలో నీటి మట్టం తక్కువగా ఉండడంతో జల వనరుల శాఖ ఉన్నతాధికారులు ఈ నిర్ణయాలు తీసుకున్నారని వివరించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. జల వనరులను భద్రపరుచుకుంటేనే వేసవిలో తాగునీటిని ప్రజలకు అందించగలమన్నారు. నీరు వృథా చేయకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సరఫరాలో సమస్యలు ఉత్పన్నం గాకుండా ముందస్తు ప్రణాళికతో అధికారులు పనిచేయాలని ఆదేశించారు. తాగునీటి చెరువులన్నీ నిండే వరకు సాగు భూములకు నీటిని తరలించారాదన్నారు. జలాలను అక్రమంగా తరలించరాదని, అలాంటి నీటి చౌర్యాలకు ఎవరైనా పాల్పడితే అడ్డుకోవాలన్నారు. నీటి అక్రమ తారాలింపులను అధికారులు అరికట్టాలని ఆయన పలు సూచనలు చేశారు. ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, కృష్ణా పశ్చిమ డెల్టా, ఎన్నెస్పీ, ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పోతవరంలో పర్యటించిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: పి-4 సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. మంగళవారం ఆమె నాగులుప్పలపాడు మండలంలోని పోతవరం గ్రామంలో పర్యటించారు. ఆ గ్రామంలో పి-4 సర్వేతో పాటు భూముల రీసర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. పీ-4 సర్వేలో భాగంగా స్థానికులతో మాట్లాడి వారి కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. సంక్షేమ పెన్షన్లను సచివాలయ సిబ్బంది అందిస్తున్న తీరును స్థానికుల ద్వారా కలెక్టర్ తెలుసుకున్నారు. పెన్షన్లు పంపిణీ చేసే సిబ్బంది



ఏమైనా లంచం అడుగుతున్నారా అని స్థానికులను కలెక్టర్ ప్రశ్నించారు. సకాలంలో పెన్షన్ అందుతోందని, సిబ్బంది తమతో సత్ప్రవర్తన కలిగి ఉంటున్నారని, తాము ఎవరికీ ఎలాంటి లంచం ఇవ్వడం లేదని గ్రామస్తులు ఈ సందర్భంగా కలెక్టరుకు తెలిపారు. అనంతరం గ్రామంలో రీసర్వే చేస్తున్న భూములను కలెక్టర్ పరిశీలించారు. రీసర్వేలో నిర్లక్ష్యం వహించరాదని, మ్యుటేషన్ ప్రక్రియలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ముందస్తుగా నోటీసులు జారీ చేసి రైతుల సమక్షంలోనే సర్వే చేయాలని ఆమె పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాషా, ఎం.పి.డి.ఓ మహాలక్ష్మి, తహసీల్దార్ ప్రవీణ్, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# మహా శివరాత్రికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు: ఎస్పీ దామోదర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రముఖ దేవాలయాలు, శైవక్షేత్రాలు వద్ద నిర్వహించే తిరునాళ్ళు, రథోత్సవాలు, ఘాట్లు, తీర ప్రాంతాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలియచేశారు. ప్రముఖ శివాలయాలకు దర్శనానికి, తిరునాళ్ళకు అధిక సంఖ్యలో విచ్చేసే భక్తులకు, ప్రజలకు ఎటువంటి భద్రత మరియు ట్రాఫిక్ సమస్యలు కలగకుండా తగినంత సిబ్బందితో బందోబస్తు నిర్వహించాలని, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునే వీలుగా ఆలయ ప్రవేశ మార్గాలు, క్యూ లైన్లు, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్ల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని, క్యూ లైన్లు వద్ద తొక్కిసలాట జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ క్రమబద్దీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వాహనాల పార్కింగ్‌కు అవసరమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. శివాలయాలు, ఘాట్లు, తీర ప్రాంతాల వద్ద భక్తులకు ఎలాంటి




అసౌకర్యం కలుగకుండా పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేసుకోవాలని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన మేరకు ఫ్లెక్సీలు సైన్ బోర్డులు, ఎంట్రీ-ఎగ్జిట్ బోర్డులు ఏర్పాటు చేయాలని, దేవాదాయ, రెవిన్యూ అధికారుల ఇతర శాఖల సమన్వయం, సహాయ సహకారాలతో ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకుండా పండగ కార్యక్రమాలు ప్రశాంత వాతావరంలో జరిగేలా చూడాలని సూచించారు. జిల్లాలో పొదిలి, త్రిపురాంతకం, భైరవకోన, మడనూరు, మొదలైన ప్రాంతలోన్ని ప్రముఖ దేవాలయాలు వద్ద శివరాత్రి ఉత్సవాలు, రథోత్సవాలు జరుగుతున్నాయని, పండుగ ఉత్సవాలు, ఊరేగింపులు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎక్కువ సిబ్బందితో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామన్నారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలు ఏమైనా ఉంటే స్థానిక పోలీసు వారికి గాని లేదా 112/100 నంబర్లకు గాని తెలియపరచాలని ఎస్పీ ప్రజలను కోరారు.

# ఆలయాల వద్ద పటిష్ట బందోబస్తు: ఎస్పీ తుషార్ డూడి

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆలయ పరిసర ప్రాంతాలలో నిఘా కోసం డ్రోన్లను వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడీ తెలిపారు. మంగళవారం ఎస్పీ చిన్న గంజాం పోలీస్ స్టేషన్ పరిధిలో సోపిరాల గ్రామంలోని శ్రీ రామకోటేశ్వరస్వామి దేవాలయం, కొత్తపాలెం ( శ్రీ బాల కోటేశ్వరస్వామి దేవాలయలను సందర్శించారు. శివరాత్రి సందర్భంగా తీసుకుంటున్న భద్రతాపరమైన ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. క్యూలైన్‌ల నిర్వహణ, బారికేట్స్ ఏర్పాట్లను, భక్తులు దేవాలయాలలోకి ప్రవేశించు, బయటకి వచ్చు మార్గాలను పరిశీలించారు.



డెకరేషన్ లైటింగ్ ఏర్పాటు చేసే ప్రదేశాలలో, విద్యుత్ ప్రభల కరెంట్ వైర్ల వద్దకు భక్తులు, పిల్లలు వెళ్లకుండా భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. దొంగతనాలు ఇతర అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సాధారణ దుస్తులలో కూడా పోలీస్ సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. రైల్వేట్రాక్ ఇరువైపులా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చెయాలని తెలిపారు. విద్యుత్ ప్రభల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకున్నామని, వాహనాల పార్కింగ్‌కి అనువైన ప్రదేశాలను ఏర్పాటు చేశామన్నారు. కళాప్రదర్శనలు, నాటకాలలో అశ్లీల నృత్య ప్రదర్శనలు చేస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ మోయిన్, ఎస్‌బి ఇన్స్పెక్టర్ నారాయణ, ఇంకొల్లు సిఐ రమణయ్య, చిన్నగంజాం ఎస్.ఐ రమేష్ దేవాలయ కమిటీ ఛైర్మెన్‌లు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

## భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవాలి: దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలను ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. శివ పార్వతుల కళ్యాణంలోక కళ్యాణమని పేర్కొన్నారు. ఉపవాసాలు, రాత్రిపూట జాగారాలతో ఆ పరమ శివుడిని పూజిస్తే అందరికీ మంచి జరుగుతుందని తెలిపారు. తెలుగు ప్రజలతో పాటు దేశమంతా జరుపుకునే అతి ముఖ్యమైన పండుగలలో మహా శివరాత్రి ఒకటి అని, హరహర మహాదేవ.. శంభోశంకర అంటూ భక్తుల నినాదాలతో దేవాలయాలు మార్మోగుతూ ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందన్నారు. శివపార్వతుల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సృష్టిలయకారుడు.. మూలాధారుడు.. ఆది దేవుడిగా.. సర్వజ్ఞుడుగా భోళాశంకరుడుగా... పరమశివుడుగా కీర్తింపబడే. పరమాత్మయే పరమ శివుడు ఈ శివరాత్రి భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని.. శివ నామస్మరణతో పరమేశ్వరుని కొలిస్తే సకల కోరికలు సిద్ధిస్తాయని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రకాశం జిల్లా ప్రజలకు శివరాత్రి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.






## ఇలవర, కట్టావారిపాలెం గ్రామాలలో 'పొలం పిలుస్తుంది'



కొండపి, మేజర్‌న్యూస్: మండలంలోని ఇలవర, కట్టావారిపాలెం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమమును మండల వ్యవసాయాధి కారి డి.విజయకుమార్ అధ్యక్షతన నిర్వ హించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా సింగరాయకొండ ఏ.డి.ఏ నిర్మలా కుమారి హాజరై మాట్లాడుతూ రబీ 2024-25 సీజన్‌కు సంబంధించి పంటలు సాగు చేస్తున్న రైతులు పంట నమోదు, ఇకెవైసిను మార్చి 3 వతేదీ లోపు పూర్తి చేసుకోవాలని తెలియచేశారు. అదేవిధంగా ప్రస్తుతం వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు 11 అంకెల రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు నమోదు చెయ్యడం జరుగుతు ంది అని, దీని కొరకు రైతుల వివరములును గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా రైతు సేవా కేంద్రముల నందు నమోదు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా వనరుల కేంద్రం,ఒంగోలు నుండి వ్యవసాయ అధికారిణి శైలజ మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామంలో ఉన్న పంటలపై రైతులకు పలు సూచనలు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసా య సహాయకులు డి.శ్రీనివాసరావు, జి.రమ్య, రైతులు పాల్గొన్నారు.

## వ్యవసాయ, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: భూముల వివరాలను, పంటల వివరాలను నమోదు చేసే ప్రక్రియలో వ్యవసాయ, రెవిన్యూ శాఖల పాత్ర ఎంతో కీలకమైనదని, పారదర్శకంగా చేయుటకు రెండు శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి అని మండల వ్యవసాయధికారి బి.ప్రసాదరావు, మండల ఇన్చార్జి తాసిల్దార్ పి.ఇమ్మాయేలు రాజు తెలిపారు. తాసిల్దార్ విఆర్ఓలకు కార్యాలయంలో గ్రామ రెవెన్యూ కార్యదర్శిలకు, వి.ఎ.ఎలకు సమన్వయ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాదరావు మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ గాని, ఈ పంట నమోదు రికార్డులలో గానీ వి.ఎ.ఎలు రికార్డు చేసిన వివరాలు, సరిగా ఉన్నాయో, లేవో గ్రామ రెవెన్యూ కార్యదర్శిలు పరిశీలించి, తప్పులున్న వాటిని రిజెక్ట్ చేయలని తెలిపారు. కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల రెవెన్యూ కార్యదర్శిలు, వి.ఏ.ఏలు పాల్గొన్నారు.

## శ్రీశైలం వెళ్లే భక్తులకు అన్నదానం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల శ్రీశైలం వెళ్లే రోడ్డులో శ్రీకృష్ణదేవరాయ కాపు, బలిజ, తెలగా సంఘం ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం వెళ్లేభక్తులకు ఏర్పాటు చేసిన. అన్నదాన కార్యక్రమంలో ఎర్రగొండపాలెం తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు స్వయంగా అన్నం వడ్డించారు. మల్లన్న దర్శనానికి వెళ్లే భక్తులకు, ఆలయానికి వివిధ ప్రాంతాల నుంచి కాలినడక వెళ్లే భక్తులకు ఉచిత అన్నదానం సదుపా యాన్ని నిర్వహించారు. ఈ సంస్థ సేవలను గూడూరి ఎరిక్షన్ బాబు ప్రశంసించారు. భవిష్యత్‌లో శ్రీకృష్ణదేవ రాయ కాపు, బలిజ, తెలగ సంఘం ఆధ్వర్యంలో భక్తులకు మరిన్ని సేవలను అందించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవ రాయ కాపు బలిజ, తెలగ సంఘం నాయకులు వై.దాసయ్య, కేతి వెంకట మురళి, పండు, వెంకటేశ్వర్లు, గుర్రాల ప్రసాదు, సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల సంరక్షణ అధికారులదే: సీసీఎల్ఏ కమిషనర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ భూములు, ఆస్తులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులపై ఉందని సి సి ఎల్ ఏ ముఖ్య కమిషనర్ జయలక్ష్మి తెలిపారు. రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సి సి ఎల్ ఏ ముఖ్య కమిషనర్ జయలక్ష్మి మంగళవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. ప్రభుత్వ భూములన్నిటిని పూర్తిస్థాయిలో గుర్తించడానికి రీ సర్వే చేయాలని జయలక్ష్మి ఆదేశిం చారు. రీ సర్వే చేస్తున్న సిబ్బంది సకాలంలో హాజరయ్యేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవిన్యూ సదస్సుల్లో నమోదైన దరఖాస్తుల పరిష్కారంలో బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ఐదవ స్థానంలో నిలిచింద న్నారు. కేవలం 4.93% దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని పరిష్కరించాలన్నారు. అందరికీ గృహాలు కార్యక్రమాన్ని కలెక్టర్లు సమర్థంగా చేపట్టాలని ఆమె సూచించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంపై నమోదయ్యే అర్జీలను పున పరిశీలన చేయాలన్నారు. భూముల రీ సర్వే, తదితర రెవెన్యూ అంశాలపై కలెక్టర్లతో ఆమె చర్చించారు. జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరాలకు విశేష స్పందన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు మహాశివరాత్రి సందర్భంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు చింతల పిహెచ్‌సి వైద్య అధికారి డాక్టర్ యగ్నిక్, డాక్టర్ ప్రశాంతి అన్నారు. గణపతి చెక్ అయ్యప్ప స్వామి వద్ద ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. మందులను అక్కడ వైద్య శిబిరంలో భక్తులకు శివ స్వాములకు వైద్య శిబిరాలు ఉపయోగపడ్డాయి. ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. డాక్టర్ యగ్నిక్ మాట్లాడుతూ భక్తులకు అవసరమయ్యే మందులు అందజేస్తున్నామని అన్నారు. ఈ మూడు రోజుల పాటు శివరాత్రికి వచ్చే భక్తులకు ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు ఉచిత మందులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం వెళ్లే భక్తులకు మరియు కాలినడకన వెళ్లే సాములు శివ భక్తుల కొరకు స్థానిక చెక్ పోస్ట్. నందు దోర్నాల అటవీ శాఖ రేంజర్ ఆధ్వర్యంలో భక్తుల కొరకు చలివేంద్రం, వైద్య శిబిరం, ఉచిత మందులు, మజ్జిగ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దోర్నాల రేంజర్ ఆఫీసర్ జీవన్ కుమార్. బీట్ ఆఫీసర్. విశాఖ బాబు వారి సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పరమశివునికి అత్యంత ప్రీతికరమైన మహాశివరాత్రి పండుగ సందర్భంగా మండల ప్రజలకు నాయకులకు అధికారులకు టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభిమానులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం,పర్యాటక శైవక్షేత్రం భైరవకోన, ఇతర శివాలయాలను సందర్శించు భక్తులకు నాయకులకు ప్రజలందరికీ పార్వతీపరమేశ్వరుల ఆశీస్సులు కలిగి ప్రశాంతంగా ఆనందోత్సాహాలతో మహాశివరాత్రి పండుగ జరుపుకోవాలని కోరుకుంటూ శివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు బొమ్మనబోయిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు అన్నారు.

## సిఏ పట్టా పొందిన పూర్వ విద్యార్థినికి ఘన సన్మానం



పామూరు, మేజర్‌న్యూస్: వివేక విద్యాసంస్థలలో విద్యను అభ్యసించి హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ అకౌంట్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో సిఏ పట్టా తీసుకున్న వివేక విద్యా సంస్థల పూర్వ విద్యార్థిని ఊసా వెంకటలక్ష్మి మౌనికను వివేక విద్యా సంస్థల అధినేతలు బండి భాస్కర రావు, కల్లూరి రామిరెడ్డి, బైరెడ్డి జయరామిరెడ్డిలు సన్మానించారు. మంగళవారం వివేక విద్యాసంస్థల క్యాంపులో జరిగిన వివేక ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ వార్షికోత్సవ కార్యక్రమం సందర్భంగా పట్టణానికి చెందిన ఊసా మధుసూదన్ రావు, నారాయణమ్మల కుమార్తె వెంకటలక్ష్మి మౌనికను ఘనంగా సత్కరించి శ్రీ వినాయక స్వామి చిత్రపటం బహుకరించారు. తమ పాఠశాలలో విద్యను అభ్యసించి సిఏ పట్టా పొందడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేతలు పూర్వ విద్యార్థిని ఊసా వెంకటలక్ష్మి మౌనికను అభినందించారు.

## నూతన మున్సిపల్ కమిషనర్‌ను కలసిన బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మున్సిపల్ కమిషనర్‌గా వచ్చిన ఐ.శ్రీనివాసులును మున్సిపల్ ఆఫీస్ నందు గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల వేసి అభినందనలు తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, సీనియర్ నాయకులు దప్పిలి వినోద్ కుమార్, బిజెవైఏం ఉపాధ్యక్షులు భూపని సంతోష్ కుమార్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు మున్సిపల్ కమిషనర్‌ని పట్టణ ప్రజల సమస్యలు పరిష్కారం కోసం తొందరగా చర్యలు చేపట్టి ప్రజల మన్ననలు పొందాలని కోరారు.

## భక్తులకు అన్నదానం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల, పెద్దారవీడు, యర్రగొండపాలెం, శ్రీ కృష్ణ దేవరాయ కాపు బలిజ తెలగా సంఘం వారి ఆధ్వర్యంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఉచిత అన్నదాన కార్యక్రమం మంగళవారం ఎస్సై మహేష్, తహశీల్దార్ కిన్నెర శాంతి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు మురళీ, దాసయ్య, కృష్ణ, పండు, వెంకటేశ్వర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ నందు మంగళవారం రోడ్ యాక్సిడెంట్, ట్రిపుల్ రైడింగ్, సైబర్ క్రైమ్, ఉమెన్ సేఫ్టీ, హెల్మెట్ వాడకం తదితర అంశాలపై అవగాహనా ప్రోగ్రాం చీరాల డిఎస్పి ఎండి మోయిన్ ఆధ్వర్యంలో రూరల్ సీఐ శేషగిరిరావు సూచనలపై వేటపాలెం ఎస్సై ఎం.వెంకటేశ్వర్లు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులతోపై విషయాలపై జాగ్రత్త వహించునట్లు ప్రమాణం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలేజ్ సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రిన్సిపల్ కే.జగదీష్ బాబు, విద్యార్థులకు పాల్గొన్నారు.

## 28 లోపు నమోదు చేసుకోవాలి



పామూరు, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను సక్రమంగా అందేం దుకు కొత్తగా ప్రవేశపెట్టిన రైతు గుర్తింపు సంఖ్య నమోదును ఈనెల 28 లోపు నమోదు చేసుకోవాలని పామూరు మం డల వ్యవసాయ అధికారి కె.రాధ అన్నారు. మండలంలోని దూబగుంట, ఇనిమెర్ల గ్రామాలలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ రాధ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రంలోని విలేజ్ అగ్రిక ల్చర్ అసిస్టెంట్లను సంప్రదించి రైతు గుర్తింపు నెంబరు పొందాలన్నారు. ఆధా ర్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం, మొబైల్ నెంబర్ తీసుకుని వెళ్లి విఏఏ ల వద్ద 16 అంకెల రైతు గుర్తింపు నెంబర్ పొందాలన్నారు. వీఆర్వో వెంకటస్వామి, విఏఏ సుబ్బారావు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మసీదుకు గ్యాస్ పొయ్యి వితరణ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని మెయిన్ బజార్ నందు ఐఎంబి హార్డ్‌వేర్ షాప్ యజమాని అయిన ఇనాయతుల్ల సుమారు పదివేల రూపాయలు విలువ కలిగిన గ్యాస్ పొయ్యిని పట్టణంలోని చిన్న మసీదుకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఇనాయతుల్ల మాట్లాడుతూ రంజాన్ మాసంలో ప్రతిరోజూ ఉపవాసాలు ఉన్న ముస్లింలు ఇఫ్తార్‌కి భోజనాలను వండుకోవడానికి ఒక గ్యాస్ పొయ్యి అవసరం ఉందని తెలుసుకుని చిన్న మసీదుకు తన వంతు సహాయంగా పదివేల రూపాయలు విలువ కలిగిన ఒక గ్యాస్ పొయ్యిని చిన్న మసీదుకు అందజేశారు. ఈ సందర్భంగా చిన్న మసీదు ముస్లింలు, మత పెద్దలు ఇనాయతుల్ల కుటుంబ సభ్యులను అభినందించారు.

# ఆదర్శ గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపిద్దాం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి ఆదర్శ యువజన కింద ఈ మండలంలో మూడు గ్రామాలు అయినా వావిలేటిపాడు, జరుగుమల్లి, పచ్చవ గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పేర్కొన్నారు. మంగళవారం ఎంపికైన మూడు గ్రామాలలో గ్రామసభలు ఈవో ఆర్డీఎల్ ఏడుకొండలు ఆధ్వర్యంలో ఈ గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 50 శాతం ఎస్సీలు ఉన్న గ్రామాల ప్రజలను ఈ మండలంలో గుర్తించి అందులో మూడు గ్రామాలుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎంపికైన ఆ మూడు గ్రామాలలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు తయారు చేయడం కొరకు సుమారు 20 లక్షల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం నిధులు ద్వారా ప్రత్యేకంగా అంచనాలు తయారు చేయుట కోసం పంచాయతీరాజ్ శాఖ ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారుల సమక్షంలో గ్రామాల్లో అభివృద్ధి పనులు గ్రామ పెద్దలు నాయకులు కలిసి మెలిసి పల్లెల్లో అభివృద్ధి కోసం ఈ నిధులు కేటాయిస్తారని మరోసారి గుర్తు చేశారు ప్రస్తుతం ఎంపికైన ఎస్సీ కాలనీలో అంచనాలు తయారు చేసి అభివృద్ధి లక్ష్యంగా పనులు చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా ఏర్పాటు చేసిందని ఆయన సందర్భంగా తెలిపారు. ఇంతటి చక్కటి కార్యక్రమం వల్ల ఎస్సీ కాలనీలో ఎంపికైన ఈ మూడు గ్రామాలు ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఆ గ్రామ పెద్దలు నాయకులు కలిసి మెలిసి ప్రజలకు ఉపయోగపడే గుర్తించి ఎస్సీ కాలనీ అభివృద్ధికి తోడ్పడాలని మరోసారి గుర్తు చేశారు. తయారుచేసిన అంచనాలను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపిస్తామని మరోసారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ఏఈ శేషగిరిరావు, సర్పంచ్ కె.పున్నారావు, పాలేటి వెంకటరత్నం, కె.కృష్ణ, గ్రామ టిడిపి నాయకులు డి.సుబ్బారెడ్డి, శివ, ఉప సర్పంచ డి.అనిల్ కుమార్ రెడ్డి, డి.శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎం. జయరాం రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ పాల్గొన్నారు.

## కెజిబివి విద్యార్థినులకు స్టడీమెటీరియల్ పంపిణీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్. పురంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలోని పదవత రగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినులకు పామూరు స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ సమకూర్చిన స్టడీమెటీరియల్ ఎంపిడిఓ యం.రంగసుబ్బరాయుడు విద్యార్థినులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని రానున్న పబ్లిక్ పరీక్షలలో విద్యార్థినులు మంచి ప్రతిభ కనబరచి మంచి ఫలితాలు సాధించాలని అన్ని రంగాల్లో రాణించి కళాశాలకు మంచిపేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఉన్నతశిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రంగసుబ్బరాయుడు, దాత నాయబ్ రసూల్, ప్రిన్సిపాల్ షేక్ రేష్మా, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బక్కిరెడ్డిపాలెం ఎస్టీ కాలనీని సందర్శించిన తహసీల్దార్, ఎంపిడివో



చీమకుర్తి, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇటీవల చీమకుర్తి మండలం బక్కిరెడ్డిపాలెం గ్రామంలో ఘర్షణలు చోటు చేసుకున్న నేపథ్యంలో ఎస్టీ కుటుంబాల వారికి ధైర్యం చెబుతూ చీమకుర్తి మండల తహశీల్దార్ ఆర్ బ్రహ్మయ్య, మరియు ఎంపీడీవో కె.రాఘవేంద్ర మంగళవారం బక్కిరెడ్డి పాలెం గ్రామ ఎస్టి కాలనీ ప్రజలతో సమావేశం నిర్వహించారు. అధైర్య పడకుండా ఉండాలని వారికి ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని వారికి మొబైల్ నెంబర్లను కాలనీ ప్రజలకు ఇచ్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. అనంతరం కాలనీలోని బాధితులకు తహశీల్దార్ బ్రహ్మయ్య 50 కేజీల బియ్యం మరియు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో కె. రాఘవేంద్ర, రిటైర్డ్ విఆర్‌ఓ సిహెచ్ వెంకటేశ్వర్ల రెడ్డి, రెవిన్యూ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో చోరీ



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మద్దిపాడు గ్రామంలో సాయిబాబా దేవాలయంలో చోరీ జరిగిన సంఘటన సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. మద్దిపాడు మండల కేంద్రం జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు పక్కనే ఉన్నటువంటి సాయిబాబా దేవాలయం పూజారి సోమవారం రాత్రి పది గంటలకు పూజలు ముగించుకొనితలుపులకు తాళం వేసుకొని తన ఇంటికి పోయి నిద్రపోయాడు .తెల్లవారుజామున రెండు గంటల సమయంలో మూత్ర విసర్జనకు లేచి చూడగా ఆలయ ప్రధాన ద్వారం తాళం పగలగొట్టి ఉండటం గమనించాడు .తదుపరి ఆలయం లోకి వెళ్లి చూడగా రెండు హుండీలు పగలగొట్టి .హుండీ లో ఉన్నటువంటి ధనమును దొంగిలించింది గమనించి, గుడి ఆలయ ట్రస్టీ కి సమాచారం ఇచ్చాడు .మద్దిపాడు పోలీసులకు సమాచారం ఇవ్వగా మద్దిపాడు ఎస్ఐ. శివరామయ్య సంఘటన స్థలాన్ని పరిశీలించి క్లూస్ టీం ను పిలిపించి వేలిముద్ర లను సేకరింపజే శారు. ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అంగన్వాడి కేంద్రంలో ప్రజలకు నమ్మకం కలిగించాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: అంగన్వాడి కేంద్రం గ్రామాల్లో ఉన్న ప్రజలకు నమ్మకం కలిగించే విధముగా విధులు చేపట్టాలని రిసోర్స్ పర్సన్స్ వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య, నాగేశ్వరరావు, ఎల్.విజయ, పి.భారతి పేర్కొన్నారు. మంగళవారం జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 18వ తేదీ నుంచి అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం కల్పించిన జ్ఞాన జ్యోతి కార్యక్రమం ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారంతో ముగిశాయి. దీంతో ముగింపు సభ కార్యక్రమంలో ఈ ఆరు రోజుల్లో నేర్చుకున్న అంశాలు పనితీరు రిసోర్స్ పర్సన్ ద్వారా నేర్చుకున్న అంశాలు అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు గ్రామాల్లో ఉన్న ప్రజలకు ఏ విధంగా చెప్పాలి తెలియపరచాలి అనే అంశాలను వివరించారు. అయితే నమ్మకం కలిగిస్తే కేంద్రాల్లో పిల్లల సంఖ్య తప్పక పెరుగుతాయి అన్నారు. అయితే అంగన్వాడి కేంద్రంలో ఆటపాటలతో విద్య అందించాలని మరోసారి గుర్తు చేశారు ప్రభుత్వం కల్పిస్తున్న మౌళిక సదుపాయాలు పౌష్టిక ఆహారం ఏ విధముగా వాటిని వినియోగించుకోవాలో గ్రామంలో అంగన్వాడి కేంద్రం ఉన్నది అనే అంశం ప్రజలకు తెలియపరిచే విధంగా ప్రతినెల కేంద్రంలో సమావేశాలు జరపాలని ఆ సమావేశాలు జరిపేటప్పుడు గ్రామాల్లో ఉన్న ప్రజలకు నాయకులకు సమాచారం అందించి వారి సమక్షంలోనే సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రంలో ఆటలు ఆడించే విధానం ముందు కార్యకర్తలు ఆడే విధానం గురించి అప్పుడే అక్కడ ఉన్న పాఠశాల విద్యార్థులు నేర్చుకుంటారని వాళ్ళ కూడా ఉత్తేజ పరచాలని పిటి మాస్టర్ ఎన్‌టి ప్రసాద్ ఆటల రూపంలో కార్యకర్తలకు చేత చేయించి వివరించడం జరిగిందని ఆయన తెలిపారు.

# ఎద్దులు బండిని ఢీకొని ఒకరి మృతి - ఇద్దరికి గాయాలు

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: కనుమల్ల జాతీయ రహదారిపై అర్ధరాత్రి సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెంది ఇద్దరుకు గాయాలైన సంఘటన సోమవారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కనిగిరి మండలం శాఖవరం గ్రామానికి చెందిన కరాటపు నాని కందుకూరు లో నివాసం ఉంటూ అమెజాన్ కంపెనీలో పని చేస్తున్నాడు. కందుకూరు జనార్ధన కాలనీకి చెందిన తన ఇద్దరు స్నేహితులు విజయ్ కుమార్, మదన్మోహన్ నాయుడుతో కలిసి ఒకే మోటార్ సైకిల్‌పై బిట్రగుంట సమీపంలోని దాబా వద్దకు బయలుదేరి వెళ్లారు. మార్గం మధ్యలో సింగరాయకొండ కనుమల్ల జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న ఎద్ల బండిని వెనక వైపున వస్తు మోటార్ సైకిల్‌ను నడుపుతున్న నాని ఎద్దులు బండిని బలంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో బైక్ మీద ప్రయాణిస్తున్న నాని, మదన్మోహన్, మదన్ నాయుడు అను ముగ్గురు యువకులు రోడ్డుమీద తీవ్ర గాయాలతో పడిపోయారు. అటు వైపుగా రహదారి మీద కందుకూరు ప్రయాణిస్తున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్ ప్రమాదం జరిగిన సంఘటన తెలుసుకొని అక్కడక్కడే వాహనాన్ని నిలుపుదల చేసి తీవ్ర గాయాలైన ఆ ముగ్గురు యువకులు వివరాలు తెలుసుకొని 108 వాహనంలో ఎక్కించి మెరుగైన వైద్యం కోసం ఒంగోలు ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించి మానవత్వం చాటుకున్నారు.ఒంగోలు ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న కరాటపు నాని 23 సంవత్సరాలు యువకుడు మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారని ఎస్ఐ తెలిపారు. ఈ ప్రమాదం సమాచారం తెలుసుకున్న ఎస్సై బి.మహేంద్ర సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతిని మామ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : గత శనివారం మండల పరిధిలో కొలచన కోట గ్రామం నందు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని జనసేన పార్టీ నాయకులు మండలంలోని వివిధ శాఖ ఉన్నత అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. అదే క్రమంలో మంగళగిరిలో జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో మద్దిపాడు మండలంలో జరుగుతున్న అక్రమ ఇసుక దందాపై జనసేన పార్టీ మండల అధ్యక్షులు నున్నా బాలసుబ్రమణ్యం వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి మండలంలోని రెవిన్యూ శాఖ అధికారులకు ఫోన్ రావటం జరిగింది. ఈ క్రమంలో సోమవారం రాత్రి రెవిన్యూ అధికారులు దాడులు నిర్వహించి కొలచనకోట గ్రామానికి చెందిన ఒక ట్రాక్టర్ ను రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. స్థానిక మండల కేంద్రంలో జాతీయ రహదారిపై వెళ్తున్న మరొక ట్రాక్టర్ను మద్దిపాడు పోలీసులు పట్టుకున్నారు. పోలీస్ శాఖ అధికారులకు పట్టుబడినటువంటి ట్రాక్టర్ విషయం స్థానిక తహసీల్దార్ సుజన్ కుమార్ తెలిపారు. ఈ రెండు టాక్టర్లుకు సంబంధించినటువంటి వ్యక్తులు కేవలం ఇసుక అక్రమ రవాణా చేయటానికి మాత్రమే ట్రాక్టర్ కొన్నట్లు సమాచారం. దీనితో అధికార పార్టీ నాయకులు రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులపై ఒత్తిడి తీసుకొని వచ్చి నాలుగు రోజులు పాటు ట్రాక్టర్లను నిలుపుదల చేసి తదుపరి తూతూ మంత్రంగా జరిమానా విధించి విడిపించాలని ప్రయత్నాలు చేసినట్టు సమాచారం. ప్రస్తుతం పట్టుబడినటువంటి రెండు ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు.

## ఎమ్మెల్యే కొండయ్యకి ధన్యవాదాలు



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య ఎన్నికల వాగ్దానంలో చీరాల ప్రజలకు ఇచ్చిన హామీలో ఒక్కటైన కుందేరు అభివృద్ధి ఒకటి మంగళవారం బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కొండయ్యకి ప్రజా వేదిక వ్యవస్థాపక కార్యదర్శి, గుమ్మడి యేసురత్నం హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో బాలిక మృతి



కొమరోలు, మేజర్ న్యూస్: ప్రమా దవశాత్తు విద్యుత్ షాక్ తగిలి బాలిక మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని తాటిచెర్ల పంచాయతీ నాగిరెడ్డి పల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఏఎస్ఐ పవన్ కుమార్ తెలిపిన ప్రకారం నాగిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన అనిల్ కుమార్ సరోజలకు చెందిన కుమార్తె ధరణి 13 ప్రమాదవశాత్తు ఇంటిలో వేడి నీళ్లు కాచుకోవడానికి పెట్టిన హీటర్ను ఆలోచించకుండా నీటిలో మునిగిపోయిందని దానిని బయటికి తీసే ప్రయత్నంలో పట్టుకోవడంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. తల్లి సరోజ తెలిపిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ పవన్ కుమార్ కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## మార్చి 1న ప్రజా వేదిక

- ఎంపీడీవో మహబూబ్ బాషా

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో 21 పంచాయతీలలో గత సంవత్సరం 2023-24 ఆర్థిక సంవత్సరం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 16వ విడత సామాజిక తనిఖీలో భాగంగా మార్చి 1వ తేదీ ప్రజావేదిక కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో మహబూబ్ బాషా తెలిపారు. ఈనెల 18 నుండి 28 వరకు మండలంలో ఆ పనులకు తనిఖీ నిర్వహించగా దీనిని బహిరంగంగా ప్రజా వేదికగా మార్చి ఒకటో తేదీ జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లోనికి మండలంలోని అందరు ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు, సంబంధిత శాఖ అధికారులు హాజరుకావాలని ఆయన అన్నారు.

## యువకునిపై ఫోక్సో కేసు నమోదు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి ఫోక్సో కేసు నమోదయింది. మద్దిపాడు పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం మండల పరిధిలోని గాజులపాలెంకు చెందిన యువకుడు మండల పరిధిలోని ఒక గ్రామానికి చెందిన మైనర్ బాలికను తన మాయమాటలతో లోబరుచుకున్నాడు. ఈనెల 20వ తేదీన ఆ బాలికను ఇంటి నుంచి తీసుకొని వెళ్ళిపోయాడు బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మద్దిపాడు పోలీసులు బాలిక అదృశ్యం కేసుగా నమోదు చేశారు. అనంతరం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి బాలిక ఆచూకీ కనుగొని మద్దిపాడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బాలికను విచారించగా ఆమె ఇచ్చిన సమాచారం ప్రకారం పోలీ సులు కేసును ఫోక్సో కేసుగా నమోదు చేశారు.

# శిలాఫలకానికే పరిమితమైన దొనకొండ పారిశ్రామిక కారిడార్



దొనకొండ, మేజర్‌న్యూస్: దొనకొండలో 2014లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పారిశ్రామిక కారిడార్ శిలపలకనికే పరిమితం అయిందని 2025-26 రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించి పనులు ప్రారంభించి ప్రభుత్వమే పరిశ్రమలు స్థాపించాలని సిపియం జిల్లా నాయకులు తాండవ రంగారావు డిమాండ్ చేశారు. మంగళవారం దొనకొండ పారిశ్రామిక కారిడార్ ప్రాంతాన్ని సిపియం జిల్లా మండల నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొనకొండ ప్రాంతం రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిందని ఇక్కడ ప్రజలకు పనులు లేక వలసలు పోతున్నారని ఉంటున్నారని శ్రీకృష్ణ కమిటీ ప్రకారం 25 వేల ఏకరాలకు పైగా ప్రభుత్వ భూములు ఉన్నాయని రాజదాని నిర్మాణానికి అనువైన ప్రదేశంగా గుర్తించారని గుర్తు చేశారు. పిబ్రవరి 28న అసెంబ్లీలో ప్రవేశపెడుతున్న బడ్జెట్‌లో నిధులు కేటాయించి అభివృద్ధి చేసి ప్రభుత్వమే పరిశ్రమలు స్థాపించాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్ అప్పుడు ఓట్లు కోసం తప్ప ఇక్కడి ప్రజల గురించి పట్టించుకునేవారు లేరని విమర్శించారు. ఇప్పటికైనా దొనకొండలో పరిశ్రమలు స్థాపించి ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి చూపించాలని కోరారు బడ్జెట్ లో నిధులు కేటాయించి పరిశ్రమలు స్థాపనకు కృషి చేయాలని లేదంటే సిపియం జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపియం దరిశి నియోజక వర్గ నాయకులు కె.వి.పిచ్చయ్య, ఈమని నాగేశ్వరరావు దొనకొండ శాఖ కార్యదర్శులు కుందుర్తి చిన్న నరసింహులు, యర్రగుమట్ల ప్రభాకరరావు, కాశయ్య, కోలా కిరణ్ కుమార్, నరశింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పిడికిలి ఫౌండేషన్ 11వ వార్షికోత్సవం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేట గ్రామ పంచాయతీ పరిధిలోని నీలకంఠపురం అనాధ వృద్ధ శరణాలయంలో 'పిడికిలి ఫౌండేషన్' 11వ వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం ఫౌండేషన్ ప్రతినిధులు వృద్ధులకు దిండ్లు, పండ్లు, బిస్కెట్లు పంచిపెట్టారు తదుపరి మధ్యాహ్న భోజనం కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ కన్వీనర్ సత్రం మల్లేశ్వరరావు పిడికిలి ఫౌండేషన్ వారిని అభివృద్ధిస్తూ, ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 25వ తేదీన క్రమం తప్పకుండా అనాధ వృద్ధులకు వారు తోచిన సహాయం చేస్తూ 10 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేశారని ఇది 11వ వార్షికోత్సవం అని తెలుపుతూ, వీరు చేస్తున్న సేవ మరువలేనిదని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఈ విధంగా సమాజ సేవ చేసే గుణాన్ని అలవర్చుకోవాలని కోరారు. తిరుమలశెట్టి కోటేశ్వరరావు మాట్లాడుతూ పిడికిలి ఫౌండేషన్ కాలేజీ చదువుకున్న ఒక బ్యాచ్ నుండి ఏర్పడిందని సేవా భావమే లక్ష్యంగా ఈ ఫౌండేషన్ పని చేస్తుందని అందుకు సహకరిస్తున్న మిత్రులందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు షేక్ మస్తాన్ వలి, షేక్ నూర్ మహమ్మద్, పింజల నాగవర ప్రసాద్, షేక్ నాగూర్, కొనేటి రజనీకాంత్, గంటా చంద్రశేఖర్, షేక్ సుభాని, మాచర్ల వీరశివాజీ, గలభా వీరబ్రహ్మం, ఉప్పుతెర్ల ఆదిశేషు, ఉండవల్లి వీరభద్రాచారి, ఆశ్రమ కన్వీనర్ డా.సత్రం మల్లేశ్వరరావు, అధ్యక్షులు గుత్తి విశ్వేశ్వరరావు, కార్యదర్శి సజ్జా జోగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి యారాసు హేమసుందరరావు, వృద్ధులు పాల్గొన్నారు.

## పి-4 సర్వేను పరిశీలించిన ఎంపిడివో మస్తాన్‌వలి



కొమరోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టనర్షిప్ సర్వేను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో మస్తాన్వలి మంగళవారం బ్రాహ్మణ పల్లె గ్రామపంచాయతీలో సిబ్బంది చేస్తున్న సర్వేను ఆకస్మికంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సర్వే నిర్వహిస్తున్న సిబ్బందికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకుని, అలాగే స్థానికులు అడిగిన అనుమానాలను నివృత్తి చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబం కు సంబంధించి సర్వేను తప్పక ఏర్పాటు చేసిన సిబ్బంది నిర్వహించాలని, ఏవైనా సాంకేతిక సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని సూచించడం జరిగింది. సర్వేలో సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచనలు సలహాలు రూపంలో తెలియజేయడం జరిగింది. గ్రామాలలోని ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సర్వే చేపించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శులు, హెల్త్ వర్కర్లు, మహిళా పోలీసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 27 నుంచి రాష్ట్రస్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలు

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని అంబాపురంలో అంబ బాల త్రిపుర సుందరిదేవి ఆలయ ప్రాంగణంలో ఈనెల 27 నుంచి రాష్ట్రస్థాయి ఎడ్లు బండలాగు పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. మహాశివరాత్రి పురస్కరించుకొని ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా రు.30వేలు, రు.20వేలు, రు.10వేలు చొప్పున ఉంటాయన్నారు. వివరాలకు 8790612406, 9704364204లను సంప్రదించాలని కోరారు.

## పి-4 సర్వేను నిష్పక్షపాతంగా నిర్వహించాలి

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: పి-4 సర్వేను నిష్పక్ష పాతంగా, క్షేత్రస్థాయిలో నిర్వహించాలని ఎంపీడీవో డి ఈశ్వరమ్మ కోరారు. ఈ సర్వే కుటుంబ ఆర్థిక స్థితిగతులపై ప్రభుత్వం నిర్దేశించిన 9అంశాలపై సచివాలయ సిబ్బంది ద్వారా జరుగుతుందన్నారు. మార్చి 20 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.20 శాతం అడుగున ఉన్న పేదలలో చదువు, ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు, నైపుణ్యాభివృద్ధిని పెంపొందించెందుకే ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## జెఇఇ మెయిన్స్‌లో సరస్వతి కళాశాల విద్యార్థికి ఆలిండియా ఫస్ట్ ర్యాంక్

**– అభినందించిన సీఎం చంద్రబాబు నాయుడు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: జెఇఇ మెయిన్స్ రెండవ పేపర్ పరీక్షా ఫలితాలలో జాతీయ స్థాయిలో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించిన శ్రీ సరస్వతి విద్యాసంస్థల విద్యార్థి లోక్ క్రిటిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ సాధారణ విద్యార్థుల నుండి అసాధారణ ఫలితాలు రాబడుతూ వెనుకబడిన ప్రకాశం జిల్లాను విద్యారంగంలో జాతీయ స్థాయిలో నిలబెట్టిన శ్రీ సరస్వతి విద్యాసంస్థల ఛైర్మన్ ఆవుల వెంకటరమణారెడ్డిని అభినందించి, మీరు ఇంకా మీ విద్యాసంస్థను రాష్ట్ర స్థాయిలో ఎంతో మంది విద్యార్థులను ఇదే విదంగా తీర్చిదిద్ది జాతీయ స్థాయిలో మన పేరుని నిలబెట్టాలని అభినందించారు. పటిష్టమైన విద్యాప్రణాళికను రూపొందించి ఈ ర్యాంక్, ఉత్తమ ఫలితాలు రావడానికి కృషి చేసిన డైరెక్టర్లు ఎ.గణేష్ రెడ్డి, ఎ.గంగా శంకర్ రెడ్డి, సిఇఓ ఎన్.సురేష్‌ను కూడా ముఖ్యమంత్రి అభినందించారు.

## భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగించవద్దు: ఎస్ఐ

టంగుటూరు, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని శివాలయాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని దేవాలయ కమిటీ సభ్యులకు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు మండలంలోని జమ్ములపాలెంలోని ప్రసిద్ధి చెందిన1116 శివలింగాల దేవాలయాన్ని, అనంతవరం పంచాయతీ పరిధిలోని పసు కుదురులోని శివాలయాన్ని, టంగుటూరు లోని అంగాళ్ళ పరమేశ్వరి దేవాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన దేవాలయాలను పరిశీలించి బుధవారం జరిగే మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా దేవాలయాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని దేవాలయ నిర్వాహకులకు తెలిపారు. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఉదయం నుండి సాయంత్రం వరకు పోలీసులు శివాలయం వద్ద తగిన బందోబస్తు నిర్వహిస్తారని తెలిపారు. దేవాలయాలకు దర్శనార్థం వచ్చే భక్తులు దేవాతి దేవుని దర్శనం చేసుకుని తిరిగి క్షేమంగా గృహాలు చేరుకోవాలని ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు తెలిపారు.

## కనుల పండువుగా 'సాయిబాబా' నగరోత్సవం

**సాయినామ సంకీర్తనతో మారుమ్రోగిన చీమకుర్తి**



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలో ఎంఎస్ఆర్ జూనియర్ కాలేజీ వద్ద సాయిబాబా నూతన సత్సంగ కేంద్రం ప్రారంభోత్సవాన్ని పరిష్కరించుకొని మంగళవారం సాయంత్రం స్థానిక ఎమ్మెస్సార్ కాలేజీ వద్ద నుంచి మెయిన్ రోడ్డు మీదగా సాయిబాబా నగరోత్సవం కనుల పండవుగా జరిగింది. పురవీధులు సాయిబాబా నామ సంకీర్తనతో మారు మ్రోగిందీ. ఈ కార్యక్రమంలో సాయిబాబా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం మండల పరిధిలోని రాయవరం గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్, అంబేద్కర్ గురుకులం పాఠశాల, కస్తూర్బా బాలికల పాఠశాలలో ఆదియోగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ వారి ధర్మపత్ని కుసుమాంబ, కుమారుడు దీపక్ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న 500 మంది విద్యార్థినీ, విద్యార్థులకు, ఫ్యాడ్లు, పెన్నులు పండ్లు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం పాఠశాలల తరపున బొంతల కృష్ణ వారి ధర్మపత్నిని దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రజక సేవా సంఘం నాయకులు దేవలుటి శంకర్, సుబ్బారావు, జెడ్పీహెచ్ఎస్ స్కూల్ హెడ్మాస్టర్ రామకృష్ణ,బిఎస్ రామారావు, బిఎస్ శ్రీనివాసులు, పిఈటి జ్యోతిరెడ్డి, బాలచందర్, అనంత ఆచారి, శ్రీదేవి, పద్మావతి, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం పాఠశాల రాయవరం హెడ్ మాస్టర్ టిపి ఆశలత, పివి రమణమ్మ, ఎం.మేరీ థెరీసా, అన్నపూర్ణమ్మ, రజియా సుల్తానా, కస్తూరిబాయి గాంధీ బాలికల విద్యాలయం హెడ్ మాస్టర్ జి.విజయలక్ష్మి, జె.ఎస్తేరు రాణి, కే.విజయలక్ష్మి, పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి సందర్భంగా వివిధ ధార్మిక సంఘాలు ఏర్పాటు చేసే కౌంటర్ల వద్ద డ్రమ్ములు ఏర్పాటు చేసుకోవాలి

**అవగాహన కలిగించిన నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాసులు**



పొదిలి, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పట్టణంలో వివిధ కార్మిక సంఘాలు ఏర్పాటు చేసే కౌంటర్ల వద్ద ఐదు నుండి పది పీపాలు ఏర్పాటు చేసుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ పి శ్రీనివాసులు కోరారు. మంగళవారం ఆయన నగర పంచాయతీ పరిధిలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రజల సౌకర్యార్థం కౌంటర్లు ఏర్పాటు చేసే వారితో మాట్లాడారు. వివిధ ధార్మిక సంఘాల వారు ఏర్పాటు చేసే కౌంటర్ల వద్ద డ్రమ్ములు ఏర్పాటుచేసి , పారిశుధ్య విషయంలో నగర పంచాయతీ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. వారి వెంట నగర పంచాయతీ శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు, మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, నగర పంచాయతీ మేస్త్రీలు పాల్గొన్నారు.

## నేడు కొండాయపాలెం గ్రామ శివాలయంలో మహా రుద్రాభిషేకం



బల్లికురవ, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా బల్లికురవ మండలంలోని కొండాయపాలెం గ్రామంలో గంగా పార్వతీ సమేత నీలకంటేశ్వర స్వామి ఆలయం వద్ద మహా రుద్రాభిషేకం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలు తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రజలు మహారుద్రాభిషేకంలో పాల్గొని నీలకంఠేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలని వారు తెలిపారు.